



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, మే 22, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఎంఎం కీరవాణితో సీఎం రేవంత్ భేటీ..

హైదరాబాద్: ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, ప్రజా గేయ రచయిత అందెశ్రీతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం(మే21) భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'పాటను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే విషయమై సీఎం వీరితో చర్చించారు. కీరవాణి సంగీత దర్శకత్వంలో త్వరలో జయజయహే పాట సరికొత్త బాణీతో అలరించనుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రజాకవి, ప్రకృతి కవిగా డాక్టర్ అందెశ్రీకి పేరుంది. 'జయజయహే తెలంగాణ.. జననీ జయకేతనం'ను అందెశ్రీ రచించారు. ఈ పాట తెలంగాణ ఉద్యమంలో చాలా పాపులర్ అయింది. తెలంగాణ ప్రజలు ఇప్పటికీ విద్యాసంస్థల్లో, ఇతర ప్రభుత్వ,



ప్రభుత్వేతర కార్యక్రమాలలో ప్రార్థనా గీతంగా ఈ పాటను పాడుకుంటారు.

## సన్న బియ్యానికే 500 బోనస్ అనలేదు: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సన్న బియ్యానికే 500 బోనస్ అనలేదని.. 500 బోనస్ సన్నబియ్యంతో మొదలు పెడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న రైతు అనుకూల నిర్ణయాలు ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని.. రైతుల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పెరగడంతో అక్కసు వెళ్లగక్కుతున్నారంటూ మండిపడ్డారు. "మూడు రోజుల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నాం.. రైతుల దగ్గర తడిచిన ధాన్యం కూడా కొంటున్నాం.. తరుగు లేకుండానే ధాన్యం కొంటున్నాం.. కొనుగోలు కేంద్రాలను కూడా పెంచాం.. తడిచినా, మొలకెత్తినా చివరి గింజ వరకు కొంటాం.. పదేళ్లలో ఏం చేయలేని వారికి మమ్మల్ని విమర్శించే హక్కు లేదు" అంటూ భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రైతులను ఇబ్బంది పెట్టేందుకు రాజకీయాలను వాడొద్దని ప్రతిపక్షాలకు డిప్యూటీ సీఎం హితవు పలికారు.





## సన్నాలకే బోనస్ అని సన్నాయి నొక్కులు

**అరచేతిలో వైకుంఠం చూపి రేవంత్ మోసాలు**

**గోల్డ్‌మెడలిస్ట్‌కు ఓటేద్దామా.. బ్లాక్‌మెయిలర్‌కా?**

**పట్టభద్రులంతా ఆలోచించి రాకేశ్‌రెడ్డి ఓటేయాలి**

**నల్లగొండ జిల్లాలో ఎమ్మెల్సీ సన్నాహక భేటీల్లో**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**

నల్లగొండ చందంపేట: రాష్ట్రంలో ఐదు నెలల పాలనలోనే కాంగ్రెస్ సర్కార్ ఐదేండ్ల అపఖ్యాతి మూటగట్టుకున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. 'ఎన్నికల ప్రచారంలో కాంగ్రెసోళ్లు కింటా వడ్లకు 500 బోనస్ ఇస్తామని చెప్పిండ్రు. ఇప్పుడేమో సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తమని చెప్తున్నరు. తెలంగాణలో 80-85 శాతం దొడ్డు వడ్లే పండిస్తరు. అలాంటి దొడ్లు వడ్లకు కాకుండా సన్నాలకే బోనస్ ఇస్తామంటూ సన్నాయి నొక్కులు నొకుతున్నది సన్నాసి కాంగ్రెస్ ప్రభుత్వం. ఇట్లాంటి సర్కార్‌కు బుద్ధిచెప్పాలంటే, రైతు బిడ్డల తరపున ప్రశ్నించే గొంతుక కావాలి. అట్లాంటి గొంతును శాసనమండలిలో వినిపించే రాకేశ్‌రెడ్డికే పట్టభద్రులు ఓటు వేయాలి' అని కేటీఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మద్దతుగా నల్లగొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ శ్రేణులు, పట్టభద్రులతో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశాల్లో కేటీఆర్ మాట్లాడారు. 'రెండు లక్షల ఉద్యోగాలన్నరు. మెగా డీఎస్సీ వేస్తమన్నరు. జాబు క్యాలెండర్ ప్రకటిస్తమన్నరు. ఇట్ల చెప్పిన వేటికీ నేటికీ అతీగతీ లేదు. ఇక పరీక్ష ఫీజులే ఉండవన్నరు. టెట్ పరీక్షకు ఫీజు అప్పుడు రూ.400 ఉంటే ఇప్పుడు ఐదు రెట్లు పెంచిండ్రు' అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో గెలిచే వరకు ఓ మాట.. గెలిచాక మరో మాటతో రేవంత్ సర్కార్ బోడి మల్లయ్య సామెతను తలపిస్తున్నదని మండిపడ్డారు.

## ప్రపంచంతో పోటీపడేలా కొత్త పారిశ్రామిక పాలసీలు

**సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు**

**పరిశ్రమల శాఖ అధికారులకు సీఎం ఆదేశం**

**టీఎస్ఐఐసీ కార్యకలాపాలపై సమీక్ష**

హైదరాబాద్: పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన ఆరు కొత్త పాలసీలకు ఎన్నికల కోడ్ ముగిసేలోగా తుదిరూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టీఎస్ఐఐసీ) కార్యకలాపాలపై మంగళవారం పరిశ్రమల శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సూక్ష్మ, లఘు పరిశ్రమల కోసం ఎంఎస్ఎంఈ విధానం, ఎగుమతుల విధానం, నూతన లైఫ్‌సైన్సెస్, మెడికల్ టూరిజం, ఈవీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలను కొత్తగా రూపొందిస్తున్నట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. గత సమీక్షా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, పనుల్లో పురోగతికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. కొత్త పాలసీల రూపకల్పన క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉత్తమ పాలసీలపై అధ్యయనం చేయాలని చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధిలో ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడేలా ఈ నూతన విధానాలు ఉండాలన్నారు. నేత, వస్త్ర పరిశ్రమకు సంబంధించి రాష్ట్రంలోని పవర్‌లూమ్, చేనేత కార్మికులకు ఉపయోగపడేలా విధానాలను రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.



## 3 కరెన్సీ నోట్ల నంబర్లే 'టోకెన్'గా హవాలా!

**లిక్కర్ కేసు అనుబంధ చార్జిషీట్‌లో ఈడీ**

**మరో నలుగురి ప్రమేయంపై వాదనలు**

**అనుబంధ చార్జిషీట్ పరిగణనపై తీర్పును 29కి రిజర్వు చేసిన కోర్టు**

**కవిత బెయిల్ పిటిషన్ విచారణ 24న**

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు మరో నలుగురి ప్రమేయంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకోవాలా? లేదా? అనే అంశంపై తీర్పును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 29కి రిజర్వ్ చేసింది. కవితతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున గోవాలో ప్రచారం నిర్వహించిన ముగ్గురు ఉద్యోగులు (చారియట్ ప్రొడక్షన్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్) దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, చరణ్‌ప్రీత్ సింగ్, ఇండియా ఎహెడ్



న్యూస్ ఛానల్ మాజీ ఉద్యోగి అరవింద్ సింగ్‌పై అభియోగాలు మోపుతూ ఈడీ ఈ నెల 10న సుమారు 200 పేజీలతో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసింది. దానిని పరిగణనలోకి తీసుకునే అంశంపై మంగళవారం విచారణ జరిగింది. కవితతో పాటు మిగిలిన నలుగురి ప్రమేయంపై ఈడీ బలమైన వాదనలు వినిపించింది. కాల్ డేటాతో పాటు కాల్ రికార్డులను కూడా సేకరించామని పేర్కొంది. హవాలా రూపంలో డబ్బులు మళ్లించేందుకు కరెన్సీ నోట్ల సీరియల్ నంబర్లను టోకెన్‌గా వాడారని ఈడీ ఆరోపించింది. 'ప్రిన్స్ కుమార్ చారియట్ మీడియా సంస్థలో ఉద్యోగిగా పనిచేశారు. రూ.100 కోట్ల అక్రమ మళ్లింపులో ఆయన పాత్ర స్పష్టంగా ఉంది. హవాలా ఆపరేటర్ కాంతికుమార్ ద్వారా మూడు దశల్లో రూ.16 లక్షలు ప్రిన్స్ కుమార్‌కు అందాయి. అందులో మూడు కరెన్సీ నోట్ల సీరియల్ నంబర్లను టోకెన్ నంబర్‌గా ఉపయోగించి హవాలా మార్గంలో డబ్బులు తీసుకున్నారు. మరో నిందితుడు అరవింద్ సింగ్ గోవాకు డబ్బులు మళ్లించడంలో కీలకంగా వ్యవహరించాడు. ఇలా అందరి పాత్రపై బలమైన సాక్ష్యాలు సేకరించామ'ంటూ ఈడీ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్‌కే మట్ట, న్యాయవాది జోహెబ్ హుస్సేన్ కోర్టు ముందు వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి కావేరి బవేజా తీర్పును వాయిదా వేశారు. కవిత బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 24న ఢిల్లీ హైకోర్టులో విచారణ జరగనుంది. కాగా, ఢిల్లీ మద్యం పాలసీ కేసులోనే సీఎం కేజ్రీవాల్‌పైనా ఈడీ అనుబంధ చార్జిషీట్ దాఖలు చేసింది. దీనిపై ఈ నెల 28న రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరగనుంది.

## జైలులో ఖైదీ మృతి...పరిహారంతో ఆ కుటుంబానికి ఊరట

హైదరాబాద్: జైలులో ఖైదీ మృతి చెందగా, కోర్టు తీర్పుతో ఆ కుటుంబానికి ఊరట లభించింది. బాధిత కుటుంబానికి రూ.6.20 లక్షల పరిహారాన్ని చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. 2012, జూలై 4 నుంచి 3 శాతం వడ్డీతో కలిపి ఆర్డర్ ఇచ్చిన మూడు నెలల్లో అందజేయాలని తేల్చిచెప్పింది. కేసు వివరాల్లోకి వెళితే.. ఓ కేసులో ఐపీసీ 302 కింద నేరం రుజువు కావడంతో మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కుసంగి గ్రామానికి చెందిన కె.వెంకయ్యకు ట్రయల్‌కోర్టు జీవితఖైదు విధించింది. చర్లపల్లి జైలులో ఉంటున్న వెంకయ్యపై 2012, జూలై 4న మరో ఖైదీ డి.నర్సింహులు కత్తెరతో దాడి చేశాడు. గాయపడిన వెంకయ్యను గాంధీ ఆస్పత్రికి తరలించగా, అదే రోజు మృతి చెందాడు. జైలు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తన భర్త మృతి చెందాడంటూ భార్య జయమ్మ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనికి బాధ్యత వహిస్తూ ప్రభుత్వం పరిహారం చెల్లించాలని కోరినా.. అందుకు నిరాకరించిందని పేర్కొన్నారు. దీంతో విధిలేక హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని, రూ.10 లక్షలు చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు.



## సీఎం రేసులో ఉన్నానని చెప్పేందుకు ఢిల్లీకి రూ.100 కోట్లు

హైదరాబాద్: రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని స్వేచ్ఛగా అమ్ముకోలేని పరిస్థితి వచ్చిందని అన్నారు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి. తేమ పేరుతో క్వింటాల్‌కు పది నుంచి 12 కిలోల తరుగు తీస్తున్నారని ఆయన ఆరోపించారు. సివిల్ సప్లై డైరెక్టర్ చౌహాన్‌కు వ్యవసాయ శాఖ గురించి తెలియదని, ధాన్యం కొనుగోళ్ళలో 10 నుంచి 12 కిలోల తరుగు ఎ వరి జేబులోకి వెళ్తోందని ప్రశ్నించారు. ఒక కోటి ముప్పై లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుంటే.. అందులో పది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం తరుగు పేరుతో తీస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్తగా యూ (%ఖ%) ట్యాక్స్ వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రూ.500 కోట్లు చేతులు మారాయని ఆరోపణలు చేశారు. సివిల్ సప్లై శాఖలో వంద కోట్ల రూపాయలు వసూలు చేసి డిల్లి పంపింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సీఎం రేసులో ఉన్నానని చెప్పడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిల్లీకి డబ్బులు పంపిస్తున్నారని ఆరోపించారు. సీఎం రేసులో ఎక్కడ వెనుకబడి పోతానేమో అనే భయంతో ఇలా చేశారని అన్నారు. రైస్ మిల్లర్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన %జవీ=% రైస్ ఎంత మేరకు ఇచ్చారని ప్రశ్నించారు. డిఫాల్టర్లుగా ఉన్న రైస్ మిల్లర్లకు మళ్ళీ ఎందుకు ధాన్యం ఇస్తున్నారని నిలదీశారు. రైతుల దగ్గర ధాన్యం దోచుకుంటున్నారని, రైస్ మిల్లర్ల దగ్గర ధాన్యం ఉంటే.. ప్రభుత్వం ఎందుకు వడ్డీ కడుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం వడ్డీ కడుతున్నది నిజం కాదా? అని అడిగారు. తన ప్రశ్నలకు మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



# హవ్వ... తహసిల్దార్ కార్యాలయం బడంగ్‌పేటకు తరలింపా? ఇదెక్కడి విడ్డూరం??



**అఖిలపక్షం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన**

**ప్రభుత్వ కార్యాలయ తరలింపు కు కాంగ్రెస్ నేతలే బాధ్యత వహించాలి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోలన్ శంకర్ రెడ్డి**

బాలాపూర్, వార్త మిర్రర్ : మండల తహసిల్దార్ కార్యాలయాన్ని బాలాపూర్ నుంచి బడంపేటకు తరలించినందుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అఖిలపేక్ష పార్టీ లు బిజెపి, బి ఆర్ ఎస్ ,పార్టీ లు, కుల సంఘాల నాయకులకు సామాజిక ఉద్యమ కారులు నల్లబ్యాచులతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమములో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ సింగల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆదికారంలోకి వచ్చి నప్పుడల్లా ప్రజలకు కష్టాలు గురి చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజలకు మోసం చేసి ఆదికారంలోకి వచ్చి ప్రజలకు అభివృద్ధి చేయడం మానేసి ప్రభుత్వ కార్యాలయాలు తరలించి బాలాపూర్ ను మరో బార్కాస్ గా మారుస్తున్నారని ఆరోపించారు. బాలాపూర్ అతిపెద్ద గ్రామం అతి ప్రఖ్యాతి గాంచిన అటువంటి గ్రామం అప్పటి సర్నగర్ మండలానికి బాలాపూర్ గ్రామం ఒక గుండెకాయ లాంటిది ఇక్కడి నుంచి ప్రభుత్వ కార్యాలు తరలిస్తుంటే బాలపూర్ గ్రామ ప్రజలఆత్మ అభిమానాన్ని ఆత్మ గౌరవాన్ని కాపాడుకుంటూ చూస్తూ ఊరుకోలేక ఈ యొక్క నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బాలాపూర్ గ్రామంలో ప్రాథమిక వైద్యశాల బాలాపూర్ ఏర్పాటు చేయక లేక మీర్పేట్ కు గతంలో తరలించడం జరిగింది. అదే తరుణంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ మల్లపూర్వాలకులు, బాలాపూర్ గ్రామాన్ని మండలంగా గుర్తించి గత ప్రజాప్రతినిధులు కొట్లాడి తెచ్చుకున్న మండలాన్ని నేడు తరలించడం ఇది ఎంతో బాలాపూర్ గ్రామ ప్రజలకు అవమానకరంగా భావించాల్సి ఉందన్నారు. బాలాపూర్ మండల్ పేరు ఒకరిది ఊరొకరిది అన్నట్టుగా బాలాపూర్ పరిస్థితి కనిపిస్తుంది గ్రామ ప్రజలచే ఎన్నుకోబడ్డ గ్రామ ప్రజాప్రతినిధులు ఈ విషయంలో నోరు మెదపడకపోవడం హాస్యాస్పదం అన్నారు, బాలాపూర్ మండలాన్ని బడింపేటకు ఎందుకు తరలించారు బాలాపూర్ గ్రామ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు జవాబు చెప్పాలన్నారు ఓట్ల రాజకీయాలు తప్ప ఎలక్షన్లలో ఓట్లు తప్ప ప్రజా సమస్యలు వీరికి పట్టదా ప్రభుత్వ కార్యాలయాలు పక్క గ్రామాలకు తరలిస్తుంటే కళ్ళుండి చూడలేని వ్యవస్థగా ఈనాడు బాలాపూర్ ప్రజాప్రతిని తయారయ్యారన్నారు. మీరు చేస్తున్న మోసాలను ఎండగడుతూ రాబోయే రోజుల్లో వీరికి బాలాపూర్ గ్రామ ప్రజలే బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం ఉంటే బడెంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, అదేవిధంగా ఇంకా మిగతా కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో ఉంటి ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని తరలిస్తుంటే ఎందుకు ఖండించలేదని, ప్రజలకు ఎందుకు వివరించలేదన్నారు. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే బాలాపూర్ తాసిల్దార్ కార్యాలయాన్ని తిరిగి బాలాపూర్ కు రప్పించవలసిందిగా బాలాపూర్ గ్రామ ప్రజలు ప్రజా సంఘాలు కోరడం జరుగుతుందన్నారు . జనరల్ బాడీ మీటింగ్ లో తీర్మానాన్ని అడ్డుకున్నామని కాంగ్రెస్ కార్పొరేటర్లు మరి ఇప్పుడు పక్క గ్రామమైనటువంటి బడంగ్ పేటకు తాసిల్దార్ కార్యాలయం తరలిస్తుంటే ఎందుకు అడ్డుకోలేకపోయారని ప్రశ్నించారు. ఈ కార్యాలయ తరలింపు కు సబితా ఇంద్రారెడ్డి బాధ్యులు అని చెప్తున్నటువంటి కొంతమంది నాయకులు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని తిరిగి తీసుకురావాల్సిన బాధ్యతగా మేయర్ కార్పరేటర్లకు ఉన్నదని విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నామన్నారు. నిజంగా మీకు బాలాపూర్ గ్రామ ప్రజల పైన ప్రేమ ఉంటే తిరిగి కార్యాలయాన్ని జిల్లా మినిస్టర్ ద్వారా కలెక్టర్ ద్వారా తీసుకు వచ్చి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిందిగా కోరుతున్నామని,లేనియెడల బాలాపూర్ గ్రామ ప్రజల భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయం ఇతర గ్రామాలకు తలలించడాన్ని అఖిలపక్ష నాయకులు అందరూ తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కోఆప్షన్ సభ్యులు రఘునందన్ చారి, రజక సంఘం రాష్ట్ర నాయకులు అంజా బాల్రాజ్, బిజెపి ఎస్సీ మోర్చా మెంబెర్ గడ్డం వెంకటేష్, బిజెపి నాయకుడు పోరేడి శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు చిగురింత పెద్ద నర్సింహారెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు దొడ్డి శ్రీశైలం బిజెపి సీనియర్ నాయకులు కాంటెస్టెడ్ కార్పొరేటర్ తిమ్మని గిరీష్ బి ఆర్ ఎస్ నాయకులు గుండె నాగార్జున బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా సెక్రెటరీ జ్వరాల ప్రభాకర్ బీజేవైఎం ప్రెసిడెంట్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ విజయ్ ,పండు ,తులసీరామ్ అరవింద్ కుమార్ మధు తేజ మరియు ఎంఆర్పిఎస్ నాయకులు చింతల్ల చిన్న డీకే నరసింహ ఎస్ కృష్ణ

# ఘనంగా యువ వ్యాపారవేత్త బద్దం నిఖిల్ గౌడ్ జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ వ్యాపారవేత్తలు, మిత్రులు, కుటుంబ సభ్యులు**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : నాగోల్ వాస్తవ్యులు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, కుమారుడు ప్రముఖ యువ వ్యాపారవేత్త బద్దం నిఖిల్ గౌడ్, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి కుటుంబ సభ్యులు, ప్రముఖ వ్యాపారులు, మిత్రులు, బద్దం నిఖిల్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ నిఖిల్ గౌడ్ మృదుస్వభావి, గొప్ప వ్యాపారవేత్త, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,యువతలో క్రీడా స్ఫూర్తిని నింపుతూ క్రీడలకు సహకరిస్తూ, మంచి పేరు సంపాదించుకున్న యువకుడు బద్దం నిఖిల్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు, బద్ధం నిఖిల్ గౌడ్ బర్త్ డే సందర్భంగా ,వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, మిత్రులతో కలిసి కేక్ కట్ చేసి నిఖిల్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రైతు బిడ్డ, విద్యావంతుడు, రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ఖమ్మం, నల్లగొండ, వరంగల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చట్టసభల్లో నిజాయితీతో కూడిన తెలంగాణ గళం వినిపించాలంటే.. ఏనుగుల రాకేశ్ రెడ్డి లాంటి ఒక సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన బిడ్డ, బిట్స్ పిలానీలో చదివిన విద్యాధికుడు, ఆర్థికవేత్త, రచయిత ఖచ్చితంగా ఉండాలి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన మొదటి ప్రాధాన్యత ఓటు రాకేశ్ రెడ్డి కి వేసి గెలిపించాలని అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్

## టి ఎస్ స్థానంలో టి జి తక్షణమే అమలు చేయాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**



వార్త మిర్రర్ :జగిత్యాల జిల్లా ప్రతినిధి :మే21: టి ఎస్ స్థానంలో టి జి ని తక్షణమే అమలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అధికారులను ఆదేశించారు టి ఎస్ స్థానంలో టి జి.ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తక్షణమే అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే టి. ఎస్ స్థానంలో టి జి ని వినియోగించుకునేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి శుక్రవారం ఉత్తర్వులు వెలుబడ్డాయని ఆమే తెలిపారు జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సంస్థలు ఏజెన్సీలు పబ్లిక్ సెక్టార్ యూనిట్లు స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, వెబ్ సైట్లు ఆన్ లైన్ ఫ్లాట్ ఫారమ్లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్ ను టి ఎస్ బదులుగా టి.జిని వాడాలని కలెక్టర్ కోరారు లెటర్ హెడ్లు రిపోర్టులు నోటిఫికేషన్లు అధికారిక వెబ్ సైట్లు ఆన్ లైన్ ఫ్లాట్ ఫార్మ్ పాలసీ పేపర్లు జీవోలు ఇతర అధికారిక కమ్యూనికేషన్లు అన్నింటిపై టి ఎస్ స్థానంలో టి జి గా మార్చాలని కలెక్టర్ పేర్కొన్నారు శాఖల ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టి. ఎస్ కు బదులుగా టి జి ని ముద్రించాలని సూచించారు ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25 వ తేదీలోపు అన్నీ శాఖల అధికారులు నివేదికలు పంపాలని అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు

# ధ్వంసం అయినా కెనాల్ సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకుంటాం

**బుగ్గారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్**



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 21: బుగ్గారం మండలం మద్దునూరు గ్రామంలో ఎర్రగుంట కీ వెళ్ళే కెనాల్ ఎర్రమ్మ ప్రాంతం లో ధ్వంసం అయిన కెనాల్ నీ పర్శీలించిన బుగ్గరం మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు వేములా శుభాష్ కెనాల్ పారకం మధ్యలో ఇలాంటి సమస్యలు ఉండడం వలన చివరి ఆయకట్టు రైతులకు నీరు చేరడం లేదు అని ఆ రైతులు ఎంతో నష్టపోతున్నారు అని అన్నారు ఇపుడు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి నాలుగు నెలలకే నీరు అందడం లేదని కాంగ్రెస్ పార్టీ మీదా బురుద చల్లె ప్రయత్నం చేస్తు న్నారు ఇలాంటి కెనాల్ సమస్యలు గత ప్రభుత్వంలో ఉన్నప్పటికీ అప్పటి నాయకులు రైతులను పట్టించుకోకనే ఇప్పుడు ఇబ్బంది కలుగుతుంది అని ఆ తప్పులను కాంగ్రెస్ పార్టీ మీదా రుద్దుతున్నారు అని చెప్పుకొచ్చారు బుగ్గారం మండలం లో ఇలాంటి సమస్యలుఎక్కడ ఉన్న వాటిని మన ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వా విప్ దృష్టికి తీసుకెళ్లి చివరి రైతు కి కెనాల్ నుండి నీరు అందేలా చేస్తామని హామీ ఇచ్చారు దానికీ తోడు రైతుల మద్దతు కూడా ఉండాలని అన్ని వర్గాల గ్రామాల రైతుల సమన్వయంతో సహకారంతోనే ఏదైన అభివృద్ధి చేసుకోవచ్చు అని సూచించారు వేముల సుభాష్ తో గ్రామ రైతులు సతీష్ రావు గజ్జెల రాజు శ్రీను రాకేశ్, అరిగెల కిష్టయ్య రాజేందర్ సతీశ్ రాజు తదితరులు ఆయన వెంట ఉన్నారు





## బంగారం వెండి దొంగిలించిన దుండగులు

**కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు కేస్ నమోదు**

**రంగంలోకి దిగి విచారణ చేపడుతున్న పోలీసులు**

సంస్థాన్ నారాయణపురం. మే.21( వార్త మిర్రర్ ) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చిలివేరు వెంకులు ఇంట్లో నాలుగున్నర తులాల బంగారం 55 తులాల వెండిని దొంగలు చోరీకి పాల్పడ్డారు..కుటుంబ సభ్యులు పోలీసులు పిర్యాదు చేశారు.కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.... గ్రామంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.. ఎండాకాలం అందులో వర్షాలు పడుతున్నాయి.. కాబట్టి మేడల మీద పడుకునే వారు పక్క ఊర్లకు వెళ్లే వారు జాగ్రత్తగా వారి వారి యొక్క వస్తువులను భద్రపరుచుకోని అప్రమత్తంగా ఉండాలన్నారు..సోషల్ వాలటీర్లుగా గ్రామ యువకులు రాత్రి సమయాల్లో కాపలాగా ఉండి గ్రామాల్లో ఇలాంటివి జరుగకుండా చూడాలని సూచించారు



## మైతాపూర్ బ్రిడ్జి వద్ద వడ్ల లారి బోల్తా

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 21 : రాయికల్ మండలం మైతాపూర్ బ్రిడ్జి వద్ద వడ్ల లారి బోల్తా పడింది. స్థానిక నాయకులు రాయికల్ కౌన్సిలర్ తురగ శ్రీధర్, వల్లకొండ మహేష్ గౌడ్ మరియు రైతులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ కొత్తగా నిర్మిస్తున్నా బ్రిడ్జి పనులు నత్తనడకన నడుస్తున్నాయని, అధికారులు మరియు కాంట్రాక్టరుల నిర్లక్షం వల్లే ఈ ప్రమాదం జరిగింది అన్నారు. బ్రిడ్జి పనులు నడుస్తున్నాయి అని హెచ్చరిక బోర్డు లేకపోవడం బాధాకరం. అలాగే బ్రిడ్జి పనులు నడుస్తున్నప్పుడు కనీసం వాహనాలు పోవడానికి సరైన మట్టి రోడ్డు నిర్మాణం చెయ్యలేదు.ఎక్కువ గుంతలు ఉండడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. కావున ఇప్పటికైనా అధికారులు మరియు కాంట్రాక్టర్లు మట్టి రోడ్డు నిర్మాణం చేయించి బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని అధికారులను కోరుతున్నాం అన్నారు.



## పండ్లు బిస్కెట్ల పంపిణీ

**బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు**

చిట్యాల వార్తా మిర్రర్: నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత హాకీ శిక్షణా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు ఇందులో తరిదర ఆహారాన్ని పంపిణీ చేసి విద్యార్థులకు క్రీడల పట్ల కలిగే ఉపయోగాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉయ్యాల నాగరాజు మాట్లాడుతూ క్రీడలు మానసికనందాన్ని కలిగిస్తాయని క్రీడల వల్ల స్నేహభావాన్ని సామాజిక స్పృహని ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమానికి హాకీ క్రీడా కోచ్ గంగాపురం రాము, వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ పరమేష్ హాకీ జాతీయ క్రీడాకారిణి మర్రి కల్పన ఉయ్యాల లింగస్వామి, పాకాల లింగస్వామి, ఉయ్యాల నరేష్, జన్నపాల కిషన్ రాచమల్ల శ్రీనివాస్ , గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని హాకీ శిక్షణ కేంద్రాన్ని ప్రోత్సహించుకుంటూ వచ్చారు



## నేడు సికింద్రాబాద్ లో మాజీ కార్పొరేటర్, సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం విజయకుమార్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 21 : సీతాఫల్మండి మాజీ కార్పొరేటర్, సికింద్రాబాద్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మున్నూరు కాపు ముద్దుబిడ్డ ఆదం విజయ్ కుమార్ నేడు జన్మదిన వేడుకలు జరుపుకోనున్న సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం ప్రతినిధి గర్ష మోహన్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదం విజయ్ కుమార్ అభిమానులు ఆకుల సంపత్,సంజయ్ కుమార్,నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో కేన్సర్ స్క్రీనింగ్‌కు కార్యాచరణ

## ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డాక్టర్ యస్.వెంకటేశ్వర్




విశాఖపట్నం వార్త మిర్రర్ : గ్రామ స్థాయిలో కేన్సర్ స్క్రీనింగ్‌కు కార్యాచరణ ప్రణాళికను వైద్య ఆరోగ్య శాఖ సిద్ధం చేస్తోందని, ఈ క్రమంలోనే రాష్ట్ర స్థాయిలో శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించామని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. అగనంపూడిలోని హెూమీ బాబా కేన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ సెంటర్ లో మంగళవారం నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రివెంటివ్ అంకాలజీపై కమ్యూనిటీ హెల్త్ మెడిసిన్, గైనకాలజీ, ఇఎన్‌టి, డెంటిస్ట్రీ, పేథాలజీ, సర్జరీ విభాగాల్లో పాల్గొన్న ప్రభుత్వ వైద్య కళాశాలల వైద్య నిపుణులకు నిర్వహించిన సెన్సిటైజేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో శిక్షణ ఇచ్చేందుకు మంచి మానవ వనరులున్నాయన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వైద్య నిపుణులు జిల్లా స్థాయిలో శిక్షణివ్వాలనీ, తిరిగి వారు ఎఎన్ ఎం, సిహెచ్వోలకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతచేయాలన్నారు. సిహెచ్వోలు(గతంలో ఎంఎల్‌హెచ్‌పీలు) ముందుగా స్క్రీనింగ్ చేసి సంబంధిత మెడికల్ ఆఫీసర్‌కు రిఫర్ చేయాలన్నారు, అటు తర్వాత రిఫర్ చేసిన కేన్సర్ కేసుల విషయంలో ప్రభుత్వ వైద్య కళాశాల్లోని వైద్య నిపుణులు కలుగజేసుకోవాల్సిన అవసరం ఉందన్నా యరు. మీరు సెకండరీ హెల్త్ డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్ల కు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కేన్సర్ స్క్రీనింగ్ విషయంలో ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ముందునుంచే ప్రయత్నం చేస్తోందన్నారు.దీన్ని విజయవంతం చేసేందుకు విలువైన సలహాల్ని ఇవ్వాలని ఈ సందర్భంగా వైద్య నిపుణుల్ని ఆయన కోరారు. ఏపీలో శిక్షనిచ్చేందుకు వైద్య ఆరోగ్య శాఖలో తగిన మానవవనరులున్నాయన్నారన్నారు. స్టేట్ కేన్సర్ స్క్రీనింగ్ పాలసీ పై చర్చించే ప్రయత్నం చేద్దామన్నారు. బ్రెస్ట్ కేన్సర్ , సర్వైకెల్ కేన్సర్ మరియు ఓరల్ కేన్సర్ విషయంలో ఇప్పుడు స్క్రీనింగ్ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ సుముఖంగా ఉందన్నారు. హెూమీ బాబా కేన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ మహంతిశెట్టి, రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ రవితేజ, ఎన్సీడీ స్టేట్ నోడల్ ఆఫీసర్ శ్యామల, డాక్టర్ అనిల్ కుమార్ (డిఎంఇ నోడలాఫీసర్), కన్సల్టెంట్ రాజ్ కిరణ్ తదితరులు కమీషనర్ మరియు ఎండీ ఎన్‌హెచ్‌ఎం డాక్టర్ వెంకటేశ్వర్ వెంట ఉన్నారు. హెూమీ బాబా కేన్సర్ హాస్పిటల్లో కలియ తిరిగిన కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ మరియు నేషనల్ హెల్త్ మిషన్ ఏపీ డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ హెూమీ బాబా కేన్సర్ ఆసుపత్రి మరియు రీసెర్చ్ సెంటర్లో కలియ తిరిగారు. కేన్సర్ కు సంబంధించి ఇక్కడ అందుబాటులో అన్ని అధునాతన విభాగాలన్నింటినీ ఆయన పరిశీలించారు.

# రేషన్ బియ్యం అక్రమ దందాలను అరికట్టాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను

నిడమానూరు మే 21 వార్త మిర్రర్ : నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో హాలియా కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ దందాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ఆరోపించారు.రేషన్ డీలర్లు, కార్డుదారుల నుండి బియ్యం కు బదులుగా డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని అక్రమార్గంగా రైస్ మిల్లులకు చేరవేస్తున్నారని వారు ఆరోపించారు. చౌక ధరల దుకాణంలో కార్డుదారుల నుండి చౌకగా బియ్యాన్ని కేజీ పది రూపాయలకు కొనుగోలు చేసి అధిక ధరలకు అక్రమ మార్గంలో రైస్ మిల్లులో అమ్ముకొని సొమ్ము చేసుకుంటూ హైటెక్ దందాలకు పాల్పడుతున్నారని వారన్నారు. కొందరు స్థానిక రైస్ మిల్లులలో, మరికొందరు సరిహద్దులు దాటిస్తున్నారని, ఈ దందాలలో ఎవరి స్థాయిలో వారు చిన్న పెద్ద తేడా లేకుండా పలుకుబడి ఉపయోగించుకొని కొందరు, వ్యవస్థలని మేనేజ్ చేస్తూ కొందరు గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి వారి పని వారు చేసుకుని పోయారని, నిన్న మొన్న మీడియాలో చూస్తున్నా కథనాల ప్రకారం ఈ దందా గత పది సంవత్సరాలుగా విచ్చలవిడిగా కొనసాగిందని వారన్నారు.సివిల్ సప్లయ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, ఇందులో మీడియా, పలుకుబడి కలిగిన వారు రాజకీయ నాయకుల అండదండలు ఉండడం తో అక్రమ రేషన్ దందా మూడు పువ్వులు ఆరు కాయలు గా వర్ధిల్లిందని,అక్రమ దందాలకు పాల్పడిన ఎంతటి వారినైనా వదలకుండా వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వింజమూరి పుల్లయ్య పాల్గొన్నారు.



# తాటికోల్‌లో ఘనంగా బొడ్రాయి (నాభిశీల)మొదటి వార్షికోత్సవం





దేవరకొండ మే 21 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామంలోని మొదటి వార్షికోత్సవం పండుగ కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు బొడ్రాయికి నీళ్లు పోసి పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ బొడ్రాయి వద్ద పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలను సంరక్షించే పొలిమేర దేవతలను పూజించుకోవడం శుభమని గ్రామ నిర్మాణంలో పవిత్రంగా భావించే ఆది దేవుడి ప్రతిరూపం నాబిశిల(బొడ్రాయి) అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేసే గోల్డ్ మెడలిస్ట్ కావాలో.. గోల్డ్ స్నాచార్, బ్లాక్ మెయిలర్ కావాలో తేల్చుకోవాలి

## ప్రశ్నించే గొంతుకగా రాకేష్ రెడ్డిని గెలిపించాలి

## మాజీ మంత్రి కేటిఆర్





మిర్యాలగూడ, మే 21:-( వార్త మిర్రర్) : విదేశాల్లో ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు వదిలేసి ప్రజా సేవ కోసం వచ్చిన గోల్డ్ మెడలిస్టు కావాలో.... బ్లాక్ మెయిలర్, గోల్డ్ స్నాచర్ కావాలో తేల్చుకోవాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీ.రామారావు కేటీఆర్ పట్టభద్రులను ప్రశ్నించారు. మంగళవారం స్థానిక ఎస్వి గార్డెన్లో నియోజవర్గ స్థాయి పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్రెడ్డి, గాదరి కిషోర్, నోముల భగత్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, నాగర్ కర్నూల్ నల్గొండ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కంచర్ల కృష్ణారెడ్డి పాల్గొన్న సమావేశంలో కెటీఆర్ మాట్లాడుతూ దేశంలోనే అత్యుత్తమ ఉన్నత విద్యాభ్యాసం చేసి అగ్ర దేశాలలో ఉన్నత ఉద్యోగాలను సైతం వదిలేసి ప్రజాసేవ కోసం పనిచేసేందుకు వచ్చిన ఏనుగుల రాకేష్రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాకేష్ రెడ్డి గెలుపుతో మన బిడ్డల భవిష్యత్తు మారుతుందని, పట్టభద్రుల సమస్యలతోపాటు నిరుద్యోగుల సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకగా నిలబడతారని చెప్పారు. కెసిఆర్ హయాంలో ప్రకటించిన 30 వేల ఉద్యోగాలను కేవలం సర్టిఫికెట్లు అందించి తాను ఉద్యోగాలు ఇచ్చినట్లు సిఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషను అయినా విడుదల చేశారా అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి రూ.4,000 ఇస్తామని మోసం చేసిన రేవంత్ రెడ్డిని పట్టభద్రులు ఆలోచించి ఓట్లు వేసి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న చోట బ్లాక్ మేలరని ధ్వజమెత్తారు. బ్లాక్ మేలర్ ను చట్టసభలకు పంపితే చట్టాలు మారిపోతాయని అదే నిజాయితీపరుడు, విద్యావంతుడిని మండలికి పంపితే నిరుద్యోగుల పక్షాన గొంతెత్తి ప్రశ్నిస్తారని చెప్పారు. మహిళలకు రూ.2,500 ఇస్తామని ఒక ఇంట్లో ఇద్దరికీ ఆసరా పెన్షన్ పేరుతో 4,000 చొప్పున 8,000 ఇస్తామని, ఆడబిడ్డలకు స్కూటీ ఇస్తామని అదరగొట్టే ఉపన్యాసాలు ఇచ్చి ఇప్పుడు మాట మారుస్తున్నారని ఆరోపించారు. వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన రేవంత్రెడ్డి ఇప్పుడు కేవలం సన్నధాన్యానికి చెప్పడం సరి కాదన్నారు ఆ ధాన్యంకు సరిపడా మద్దతు ధర అందుతుందని, అత్యధికంగా పండే దొడ్డు ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇవ్వకపోవడం మోసం చేయడమేనన్నారు. డిసెంబర్ 9 నాటికి రైతుబంధు ఇస్తామని చెప్పిన రేవంత్రెడ్డి డిసెంబర్ ఇవ్వాల్సిన రైతుబంధు మే లో ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నాడని విమర్శించారు. సచివాలయంలో కూర్చొని రాష్ట్రం దివాలా తీసిందని చెప్పడం వల్ల రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు రాకుండా పోతాయని విమర్శించారు. ధాన్యం సేకరణలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు. ఐటీ రంగంలో ప్రపంచ పటంలో తెలంగాణకు గుర్తింపు వచ్చేలా చేశామని నల్గొండకు ఐటీ హబ్ చేసి రూపురేఖలు మార్చామని తెలిపారు. కేవలం అధికారం మాత్రమే కోల్పోయామని ప్రజల ఆదరాభిమానాలు పార్టీకి బలంగా ఉన్నాయని పోరాడే తత్వం సత్తా పోలేదని చెప్పారు. ఎన్నికల్లో పట్టభద్రులు మేల్కొని మోసగాళ్లకు ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ అలీ, నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, ఎంపీపీలు నూకల సరళ హనుమంతరెడ్డి, బాలాజీ నాయక్, జెడ్పిటిసి లలిత హాతిరాంనాయక్, నాయకులు అన్నబీమోజు నాగార్జునచారి, ఎడవల్లి శ్రీనివాస్రెడ్డి నారాయణరెడ్డి, మోహ్సీన్ అలీ ఎండి.యూసుఫ్, ఎండి కరీం పాల్గొన్నారు.



## వైన్స్ షాప్ లో దొంగతనం

మందమర్రి మే 21: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పాలచెట్టు ఏరియా లోని పావని వైన్స్ షాపులో దొంగతనం జరిగిన సంఘటన మంగళవారం పట్టణంలో కలకలం సృష్టించింది. పట్టణ పోలీసులు , వైన్స్ షాప్ నిర్వాహకుడు బండారి సూరిబాబు తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం 10 గంటలకు యధా ప్రకారం వైన్ షాప్ ను ఓపెన్ చేసి లోపలికి వెళ్లి చూసేసరికి పైకప్పు రేకులు పగిలి ఉండడంతో నిర్వాహుకులు వెంటనే పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.చోరీ జరిగిన వైన్ షాపును పట్టణ పోలీస్ సిబ్బంది సందర్శించి, వివరాలు సేకరించారు. ఈ దొంగతనంలో 98వేల రూపాయల నగదు, దొంగతనానికి గురైయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ మేరకు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామన్నారు.



## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ నిర్వహించిన వ్యవసాయ అధికారి

చింతపల్లి వార్తమిర్రర్ మే 21 : నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచంద్ర ఐఏఎస్,జిల్లా వ్యవసాయ అధికారి పి. శ్రవణ్ కుమార్ ఆదేశాల మేరకు, సహాయ వ్యవసాయ సంచాలకులు దేవరకొండ ఆర్ . లక్ష్మీ, చింతపల్లి మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి పి. శ్రావణి కుమారి సిబ్బందితో, చింతపల్లి మండలంలో గల చింతపల్లి, కురుమేడు, వింజమూరు గోడకొండ్లలో గలవిత్తన డీలర్ల షాపులను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో పత్తి విత్తన స్టాక్ వివరాలు వాటి యొక్క ఇన్వాయిసులు అమ్మకం వివరాలు మరియు వాటి యొక్క బిల్ పుస్తకాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రత్తి విత్తనాలను అధిక ధరకు విక్రయిస్తున్నారని, దీనిపై క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అయినప్పటికీ దేవరకొండ డివిజన్లో గల అన్ని విత్తన డీలర్లకు తమ షాప్ వద్ద ప్రత్తి ప్యాకెట్ నిర్ణయించిన ధర 864/- ఎక్కువ ధరలకు విక్రయిస్తే స్థానిక మండల వ్యవసాయ అధికారికి ఫోన్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలియచేయు ఫ్లెక్సీ ఏర్పాటు చేయవలసినదిగా తెలియజే చేశారు. ఈ సీజన్లో వ్యవసాయ శాఖ విత్తన విక్రయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. విత్తన చట్టం - 1966 మరియు %ాజూ%-1983 చట్టాలను ఉల్లంఘిస్తే డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా తెలియజేశారు. ప్రతి రైతు విత్తనాలను అధికృత డీలర్ల వద్ద ఎం ఆర్ పి ధరకు మించకుండా తగిన రసీదు పొంది కొనుగోలు చేయగలరు. ప్రత్తి విత్తనాలు అన్ని కంపెనీలు ధ్రువీకరించబడినవే కనుక రైతులు ఏదో ఒక కంపెనీ విత్తనాలు మరియు ప్రత్యేకంగా ఒకే రకం విత్తనాలు కావాలని పట్టుబట్టకుండా, అందుబాటులో ఉన్న ప్రత్తి విత్తనాలు కొనుగోలు చేయగలరని మనవి

దేవరకొండ డివిజన్లో గల మండల వ్యవసాయ అధికారుల పేర్లు మరియు ఫోన్ నెంబర్లు వివరాలు : దేవరకొండ మండల వ్యవసాయ అధికారి కే రవికుమార్ గారు 7288894178, కొండ మల్లేపల్లి మండల వ్యవసాయ అధికారి వెంకన్న గారు 7288800012, పెద్ద అడిసర్లపల్లి మండల వ్యవసాయ అధికారి రావుల పాండు 7288894182, చందంపేట మండల మరియు నేరేడుగొమ్ము వ్యవసాయ అధికారి లక్పతి గారు 7288894179, డిండి మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు గారు 7288894180, చింతపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీమతి శ్రావణి కుమారి 7288894181. తెలియజేయడం జరిగింది.





## భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 21 : చౌటుప్పల పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు లో కొండలక్ష్మణ్ బపూజి స్తూపం ఎదురుగా భారతదేశ 6.వ ప్రధాన మంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. తదనంతరం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకొని ఆయన ఆశయాలను సాధిస్తామని అన్నారు.అన్నదాన కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. చౌటుప్పల మండల్ ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేన రెడ్డి, టౌన్ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్ కౌన్సిలర్ బాబా షరీఫ్, బొడిగె బాలకృష్ణ, సందగళ్ళ సతీష్, చెరుకు లింగస్వామి, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళీ, బొంగు జంగయ్య, ఆవుల యేసు, ఉడుగు రమేష్,వర్కాల రవి, గోషిక వినయ్ తదితరులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ఘనంగా గిరిజనుల మాల్ గడ్డ ముత్యాలమ్మ జన జాతర

## జనసంద్రమైన శ్రీశ్రీశ్రీ మాల్ గడ్డ ముత్యాలమ్మ దేవాలయం





దేవరకొండ మే 21 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం మర్రిచెట్టు తండా గ్రామ సమీపంలో కొలువు తీరిన శ్రీశ్రీశ్రీ మాల్ గడ్డ ముత్యాలమ్మ జన జాతర మే నెలలో రెండవ మంగళవారం అంగరంగ వైభవంగా జన జాతర కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. మంగళవారం నాడు శ్రీ శ్రీ శ్రీ మల్ గడ్డ ముత్యాలమ్మ దేవాలయానికి భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం అయినటువంటి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారికి ఇష్టమైన బెల్లం నైవేద్యం అమ్మవారికి సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మొదటి మంగళవారం నాడు శ్రీశ్రీశ్రీ మాల్ గడ్డ ముత్యాలమ్మ జన జాతరకు భక్తులు ఆయా జిల్లాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారనీ అదేవిధంగా రెండవ మంగళవారం నాడు భక్తుల తాకిరి అదే విధంగా కొనసాగుతుందని భక్తులు వారి మొక్కులను అమ్మవారికి సమర్పించుకుంటున్నారని వారు తెలిపారు. భక్తులు రానున్న కాలంలో వారి వారి పాడిపంటలు బాగా పండాలని,వారి కుటుంబ సభ్యులకు ఉన్నత మైన ఉద్యోగాలు లభించాలని అమ్మవారికి ఇక్కడ మొక్కుకొని నైవేద్యం సమర్పిస్తారని కోరికలు తీరిన భక్తులు అమ్మవారికి వారికి తోచిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించుకుంటారని వారు తెలిపారు. రానున్న రోజుల్లో దేవరకొండ మండలంలో శ్రీశ్రీశ్రీ మాల్గడ్డ ముత్యాలమ్మ దేవాలయం విజయదశమి రోజు జరిగే జన జాతరను రానున్న రోజుల్లో అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నామని వారు తెలియజేశారు. ఆలయం నిర్మాణ దశలో ఉందని భక్తులు నాయకులు ఆలయ అభివృద్ధికి సహకరించి అమ్మవారి ఆశీస్సులను పొందాలని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు శ్రీశ్రీశ్రీ మాల్ గడ్డ ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు నేనావత్ గోపీనాయక్ నేనావత్ రంగానాయక్ దేవుడు నాయక్ అనే బావోజి మంగ్య బావోజి సేవ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు నుండి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

## రైతులు ఆందోళన చెందవద్దు

## దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు - జిల్లా కలెక్టర్ శశాంక



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 21 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం, మెట్టీళ్ల, దండు మైలారంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డితో కలిసి కలెక్టర్ శశాంక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్బంగా ఇబ్రహీంపట్నం మండలం, మెట్టీళ్లలోని ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటి, పటేల్ గూడలో రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ధాన్యానికి తరుగు ఏమైనా తీస్తున్నారా అని రైతులను ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని సమాధానం ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని, జిల్లా స్థాయిలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి నెంబర్: 7995050714కు, రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లు 1967కు, ఫిర్యాదులు, సలహాలు, సూచనలు తెలియజేయవచ్చని కలెక్టర్ రైతులకు సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటవెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు సేవలందించేలా ఏర్పాట్లు ఉండాలని, రైస్ మిల్లుల వద్ద కూడా ధాన్యం లోడ్ లతో కూడిన లారీలు నిలిచి ఉండకుండా ఎప్పటికప్పుడు ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తరలింపులో జాప్యానికి తావులేకుండా చూడాలని, వాతావరణం అనుకూలించిన వెంటనే ధాన్యం నిల్వలు లిఫ్టింగ్ జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అకాల వర్షాలను చూసి రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ భరోసా కల్పించారు. తొందరపడి దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని తెలిపారు. వర్షాల వల్ల ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాగా, వాతావరణ పరిస్థితుల గురించి రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ముందస్తుగానే వారిని అప్రమత్తం చేయాలని, తద్వారా ఆరబోసిన ధాన్యం తడవకుండా వారు జాగ్రత్తలు చేపట్టేందుకు వీలుంటుందని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో 33 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినది, 17 కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, ఎక్కడ కూడా తరుగు వంటివి లేకుండా గట్టి చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉంచామని, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే రైతులు నేరుగా జిల్లా అధికారుల దృష్టికి తేవచ్చని, జిల్లా స్థాయిలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డిసిఓ ధాత్రి దేవి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మనోహర్ కుమార్ రాథోడ్, సివిల్ సప్లైస్ డీ.ఎం విజయ లక్ష్మీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.





# ఎమ్మెల్యే రవీంద్రకుమార్ తండ్రి సంతాప సభలో పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్

దేవరకొండ మే 21 వార్త మిర్రర్ : నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ నాయక్ మృతి బాధాకరమని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు.మంగళవారం నాడు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నివాసం లో ఏర్పాటుచేసిన సంతాప సభకు మాజీ మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి కనిలాల్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు శ్రీనివాస్ గౌడ్, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు..



# భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నివాళులర్పించిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ మే 21 వార్త మిర్రర్ : భారత దేశంలో ఐటీ రంగానికి పునాధులు వేసిన దూరదర్శి, మాజీ ప్రధాని భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు దేవరకొండ పట్టణంలోని తన నివాసంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు ప్రధానిగా దేశాన్ని ఆర్థిక పథంలో నడిపించారని, సరికొత్త సంస్కరణలతో అభివృద్ధి వేగం పెంచారని అన్నారు.రాజీవ్ సేవలు మరువలేనివని, ప్రజలు ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు...



## వయోవృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన

# నీల బిక్షమయ్య బిక్షపమ్మ దంపతులు

దేవరకొండ మే 21 వార్త మిర్రర్ : నీల బిక్షమయ్య బిక్షబమ్మ దంపతులు వాసవి క్లబ్ దేవరకొండ అధ్యక్షులు నీలా బిక్షమయ్య, బిక్షపమ్మ 51వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలోనివయో వృద్ధ ఆశ్రమంలో కేకు కట్ చేసి, వృద్ధులకు పండ్లు బిస్కెట్స్ స్నాక్స్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ డిస్టిక్ ఇంచార్జ్ లకుమారపు మల్లయ్య, వాసవి క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అర్థం రమేష్ జాన్ చైర్మన్ లు నీలా సంజీవ్ కుమార్, ఆలంపల్లి పద్మ ఐపి సిగోవిందు కొండయ్య వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు తణుకునూరి విజయ మంచి కంటి పద్మ కుంచకూరి శిరీష వాసవి క్లబ్ కార్యదర్శి కోశాధికారి అతుకూరి ఆంజనేయులు, రమాదేవి ఖండే సత్యం పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు..



## ఆధ్యాత్మికతకు నిలయం దక్షిణ నియోజకవర్గం వాసుపల్లి గణేష్ కుమార్

విశాఖపట్నం వార్త మిర్రర్ : ఆధ్యాత్మికతకు కేరాఫ్ గా దక్షిణ నియోజకవర్గం విరాజిల్లు తుందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. మంగళవారం పూర్ణమార్కెట్ లో కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని 35 వార్డు నాయకులతో కలిసి దర్శించుకున్నారు. అలాగే 41 వ వార్డులో జ్ఞానపురం ఎర్నిమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అన్ని మతాలు, కులాలు కలిసి ఉండే భారతదేశంలో మాదిరిగా దక్షిణ నియోజకవర్గానికి ప్రత్యేకత ఉందన్నారు. దేవుని ఆశీస్సులతో ప్రజల దీవెనలతో మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రావాలని, వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవలందించాలని ఆరాధించినట్లు వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు.



# రమావత్ కనిలాల్ మృతి బాధాకరం

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి వార్త మిర్రర్ మే 21 : నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ జనకుడు రమావత్ కనిలాల్ దశదిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి పాల్గొని కనిలాల్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్,బాదేపల్లి పులిరాజు, యాదయ్య,మల్లోజు గోపి, జిట్ట జగన్, కానుగుల రాములు తదితరులు పాల్గొన్నారు.




## బాధ్యతలు చేపట్టిన ఏఈఓ ముత్యం తిరుపతి

మందమర్రి మే 21: వార్త మిర్రర్ ప్రతినిధి : మండల వ్యవసాయ విస్తరణ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూనే ఉన్నత చదువుల నిమిత్తం దీర్ఘకాల సెలవుపై వెళ్ళిన మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తన ఉన్నంత చదువుని పూర్తి చేసుకుని, బుధవారం తిరిగి మండల వ్యవసాయ విస్తరణ అధికారిగా తన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా బాధ్యతలు చేపట్టిన ఏఈఓ తిరుపతి ని పలువురు అభినందించారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల స్లిప్పుల పంపిణీ



నడిగూడెం, మే,21(వార్త మిర్రర్) : ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ స్లిప్పులను మండలంలో పంపిణీ చేసినట్లు తాసిల్దార్ హేమమాలిని తెలిపారు. మంగళవారం పత్రికల వారితో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు పోలింగ్ స్టేషన్లో ఓటర్లకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించామని తెలిపారు.



## సూధం శేఖర్ సాగర్-నిర్మల ఆదర్శ దంపతులకు 30,వ వివాహాది శుభాకాంక్షలు తెలిపిన

### వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, మిత్రబృందం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ద్వారక మహి నగర్ కాలనీ వనస్థలిపురం లో ఎల్బీనగర్ సగర సంఘం నాయకులు, శ్రీ సాయిబాబా సేవ ట్రస్ట్ ధర్మకర్త, సూధం శేఖర్ సాగర్–నిర్మల ఆదర్శ దంపతులకు, కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి, 30,వ వివాహాది శుభాకాంక్షలు తెలియజేశారు, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, గణేష్ సాగర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ శేఖర్ సాగర్– నిర్మల ఆలయాల అభివృద్ధికి ఆలయ సేవలకు దంపతుల కృషి చేస్తారని అన్నారు ,తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శ్రీవారి సేవలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని, స్థానికంగా ఉన్న సాయిబాబా ఆలయ అభివృద్ధికి ధర్మకర్తగా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శ దంపతులకు, పెట్టిన పేరుని అన్నారు. అక్కినపల్లి వీరయ్య, రాజీవ్ గాంధీ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్, కల్లెట్ల నర్సింగ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కమ్యూనిస్టుల కాంగ్రెస్ కలయికతో మల్లన్న విజయం ఖాయం

### పదేళ్లుగా నిరుద్యోగులను మోసం చేసిన ఏకైక బీఆర్ఎస్ పార్టీ

### సీపీఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్




దేవరకొండ మే 21 వార్తా మిర్రర్ : ఖమ్మం,వరంగల్,నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సీపీఐ ,ప్రజాసంఘాలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం కోసం సీపీఐ, కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.మంగళవారం దేవరకొండలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో వచ్చిన ఈ ఉప ఎన్నికకు సీపీఐ రాష్ట్ర సమితిగా సంపూర్ణ మద్దతు ప్రకటించామని, అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే పట్టభద్రుల ఎంఎల్సీ ఉప ఎన్నికలో గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ పార్టిగా సంపూర్ణ మద్దతు ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించామని అదే తరహాలో పట్టభద్రుల ఎన్నికల్లో సీపీఐ మద్దతుతో మల్లన్నను గెలుపిస్తామని అన్నారు.ప్రభుత్వానికి శాసనసభలో ఉన్న భలం మండలిలో ఉండాలని అందుకోసం సీపీఐ, సిపిఎం పార్టీలుగా మద్దతు ప్రకటించామని అన్నారు. బీజేపీ,బిఆర్ఎస్ ఒక వైపు ప్రయత్నం చేస్తున్నాయని మల్లన్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలన్ని ఆధారాలతో చేసినవి తప్ప, ఆకరణంగా చేసినవి కావని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన భయపడకుండా ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రధాన పాత్ర మల్లన్న వహించదని అన్నారు.3 జిల్లాల్లో కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు కలిస్తే మల్లన్న విజయం ఇక తథ్యమని ప్రశ్నించే గొంతుక మల్లన్నను గెలిపించడం కోసం సీపీఐ,కాంగ్రెస్ శ్రేణులు సమయాత్తం కావాలని సూచించారు.ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థులు తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ...10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులను మోసం చేసిన విధంగా గతంలో ఏ ప్రభుత్వం మోసం చేయలేదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.సీపీఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని, తీన్మార్ మల్లన్నను బ్లాక్ మెయిలర్లు అని కేటీఆర్, హరీష్ రావు లు అనడం ఆస్యాస్పదమని 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని గజదొంగల్లగా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత రాష్ట్ర సంపదను దోచుకున్నారని అన్నారు.ఇంకా ఎదో ఒరగబెడతామనే భ్రమలో బిఆర్ఎస్,కేసీఆర్ ఉన్నారని పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉండదు, కారు గుర్తు ఉండదని అన్నారు. కనీసం ప్రతిపక్ష హోదా నైనా సక్రమంగా నిర్వర్తించకపోవడం సిగ్గుచేటని అన్నారు.317 జీఓ సాకుగా చూపి ఉపాధ్యాయ బదిలీల్లో భార్య భర్తలను ఇబ్బందులకి గురిచేసి 20 మంది టీచర్ల చావుకు కారణమైన బిఆర్ఎస్ ప్రభుత్వం టీచర్ల గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలను వళ్ళించినట్లేనని అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న విజయం ఖాయమని అందుకోసం సీపీఐ,కాంగ్రెస్, సిపిఎం శ్రేణులు పనిచేయాలని పట్టభద్రుల హామీలను అమలు చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లన్నకు మెదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాల ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డా. కుదుదుల నగేష్,సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,సీపీఐ జిల్లా బొడ్డుపల్లి వెంకటరమణ,తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్,మాజీ మార్కెట్ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య,పిఏ పల్లి ఎంపీపీ వల్లపు రెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి. యునుస్,సీపీఐ నాయకులు రవీంద్ర శర్మ, నూనె రామస్వామి, జూలూరి వెంకట్రాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు,జ్యోతి బస్,తదితరులు పాల్గొన్నారు.



### మానికేశ్వరినగర్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 21... దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం మాణికేశ్వరి నగర్ కమాన్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వార్డు మెంబర్ వి.లాజరస్,వేముల శ్రీనివాస్. లింగయ్య, వెంకటేష్. నరసింహ, కుమార్, నరేష్, అశోక్ తదితరులు రాజీవ్ గాంధీ విగ్రహానికి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు.




### మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు జర్నలిస్టుల పరామర్శ

దేవరకొండ మే 21 వార్త మిర్రర్ : దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ దశదినకర్మ సందర్భంగా కనిలాల్ చిత్రపటానికి టియూడబ్లుజే హెచ్143 జర్నలిస్ట్ యూనియన్ దేవరకొండ డివిజన్ నాయకులు నివాళులు అర్పించారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్ లో కనిలాల్ దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కనిలాల్ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో టియూడబ్లుజే హెచ్143 జర్నలిస్ట్ యూనియన్ దేవరకొండ డివిజన్ కొమ్మినేని ఆంజనేయులుయాదవ్, కోశాధికారి సముద్రాల వేణు, ఉపాధ్యక్షులు బొమ్మ వెంకటరమణ, దర్శనం విష్ణు, వంగాల రమేష్ చారి, మణికంఠచారి, ముదిగొండ రాందాస్, సాంస్కృతిక కార్యదర్శి ముషిని అంజన్, పగిడిమర్రి యాదగిరి తదితరులు ఉన్నారు.

# తల్లిదండ్రులు జన్మనిస్తే... ఓయూ పెంచి పెద్ద చేసింది

### ఓయూతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న వీసీ ప్రొఫెసర్ రవీందర్

### అందరి సహకారంతో మూడేళ్లలో ఎన్నో విజయాలు సాధించామని వెల్లడి

### పదవీ విరమణ కార్యక్రమంలో భావోద్వేగానికి గురైన ప్రొపెసర్ రవీందర్





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 21 .... తన తల్లిదండ్రులు జన్మనిచ్చి, 20 ఏళ్లు పెంచితే.. ఉస్మానియా విశ్వవిద్యాలయం 40 ఏళ్ల పాటు పోషించి, పెద్ద వాడిని చేసిందని ఓయూ వీసీ దండెబోయిన రవీందర్ యాదవ్ అన్నారు. విద్యార్థిగా ఓయూలో అడుగుపెట్టిన తాను.. వీసీ హోదాలో రిటైర్ అవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ప్రస్థానంలో ఎన్నో కీలక మైలురాళ్లు, అనుభవాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఓయూలో ముఖ్యమైన పదవులు పోషించడం సంతోషంగా ఉందని ప్రొఫెసర్ రవీందర్ తెలిపారు. పరిపాలనా భవనంలోని సెనేట్ హాల్‌లో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన... క్యాంపస్‌లోకి విద్యార్థిగా అడుగుపెట్టి, అధ్యాపకుడిగా, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, ఉపకులపతిగా బాధ్యతలు నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా... ఉపకులపతిగా మూడేళ్ల పదవీ కాలంలో ఓయూ అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాల్ని వివరించారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ... 21 పాయింట్స్ ఎజెండాతో వచ్చే 30 ఏళ్లకు సరిపడా మౌలిక వసతుల కల్పనకు కృషి చేసినట్టు తెలిపారు. హాస్టళ్లు నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన, సెంటినరీ పైలాన్ నిర్మాణం, ఆర్ట్స్ కాలేజీ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేశామని తెలిపారు. ఓయూ ఫౌండేషన్ చారిత్రక ఘట్టం....ప్రపంచ నలుమూలల ఉన్న ఓయూ పూర్వ విద్యార్థుల్ని భాగస్వాముల్ని చేస్తూ... యూనివర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములు చేసినట్టు ప్రొఫెసర్ రవీందర్ చెప్పారు. ఇందుకోసం నిర్వహించిన గ్లోబల్ ఆలమ్నీ సమ్మిట్ విజయవంతమైందని, తత్ఫలితంగా ఉస్మానియా ఫౌండేషన్ ఏర్పాటు అయిందని వివరించారు. ఓయూ కార్పస్ ఫండ్‌ను రూ.1000 కోట్లకు పెంచినట్టు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లోనూ ఉస్మానియా విశ్వవిద్యాలయ విజయ పరంపరను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని, యూనివర్సిటీ ఖ్యాతిని దశదిశలా చాటాలని ఆకాంక్షించారు. వీసీగా మూడేళ్ల పదవీ కాలంలో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఓయూతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రొఫెసర్ డీసీ రెడ్డి తర్వాత ప్రొఫెసర్ రవీందర్ ఘనత....కార్యక్రమంలో పాల్గొన్న బోధన, బోధనేతర సిబ్బంది, సంఘాల ప్రతినిధులు ప్రొఫెసర్ రవీందర్‌ను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. అంతకుముందు మాట్లాడిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుప్పాల లక్ష్మీనారాయణ, ఓఎస్‌డీ బానోత్ రెడ్యా నాయక్, ప్రిన్సిపాల్‌లు, డీన్‌లు, డైరెక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది... ప్రొఫెసర్ రవీందర్ పనితీరును కొనియాడారు. ప్రొఫెసర్ డీసీ రెడ్డి తర్వాత ఓయూలో సమర్థవంతమైన పరిపాలన అందించిన ఘనత.. ప్రొఫెసర్ రవీందర్‌కు దక్కుతుందని ప్రశంసించారు.

### తక్షణమే శాశ్వత వీసీలను నియమించాలి: చటారి దశరథ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 21 .... రాష్ట్రంలో ఆయా విశ్వవిద్యాలయాల్లో తక్షణమే వీసీలను నియమించాలని టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ డిమాండ్ చేశారు. మేరకు ఆయన ఓయులో మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల వీసీల పదవి కాలం ముగించడంతో శాశ్వత వీసీలను నియమించి యూనివర్సిటీల అభివృద్ధికి పాటుపడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంచార్జ్ వీసీలను నియమించి కాలాయపన చేస్తూ మరోసారి విద్యార్థులను మోసం చేసే కుట్ర చేస్తుందని బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ ఆరోపించారు. గత ప్రభుత్వం ఇంచార్జ్ వీసీలను నియమిస్తే గగ్గోలు పెట్టి విద్యార్థులను ఆందోళనకు గురి చేసిన నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఈరోజు అధికారంలోకి రాగానే భాధ్యత మరుస్తారా? ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ ఎలక్షన్ కమిషన్ వీసీలను నియమించుకోవచ్చని అనుమతిచ్చినా శాశ్వత వీసీలను నియమించకపోవడమే విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో చూడొచ్చన్నారు. పూర్తిస్థాయిలో సెర్చ్ కమిటీని సరైన రీతిలో నియమించకుండా కాలాయపన చేయడంలో పైరవికారుల బేరసారాలకు సంబంధించిన అంశాలు దాగి ఉన్నాయి. లెక్కలు తేలకనే వీసీలను నియమించాలని ఇంచార్జ్‌తో కాలాయాపన చేస్తున్నారు. ఐఎఎస్ లకు వివిధ శాఖలలో బాధ్యతలతోపాటు యూనివర్సిటీలను కూడా చూసుకోవడం ద్వారా యూనివర్సిటీలు నిర్లక్ష్యానికి గురైతాయి కాబట్టి తక్షణమే అర్హులైన ప్రొఫెసర్లను శాశ్వత వీసీలుగా నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వచ్చి ఐదు ఆరు నెలలు గడుస్తున్నా ఈనాటికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం, విద్యాశాఖపైన ఒక్క సమీక్ష లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.

# రాజీవ్ సేవలు చిరస్మరణీయం





మందమర్రి మే 21: వార్త మిర్రర్ ప్రతినిధి : దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన గొప్ప నాయకుడు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని, దేశానికి ఎనలేని సేవలు చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్, టిపిసిసి సభ్యుడు నూకల రమేష్ లు తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో పాత బస్టాండ్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశంలో 18 సంవత్సరాలు వయస్సు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడం, దేశంలో ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టడం,బ్యాంకులను జాతీయం చేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని కొనియాడారు.దేశంలో పేద ప్రజలు ఉండదనే ఉద్దేశంతో గరీభ్ హటావో నినాదంతో పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని తెలిపారు. దేశంలోకి ఐటీ రంగాన్ని తీసుకువచ్చింది రాజీవ్ గాంధీ అని, ఆయన ఎదుగుదలను చూసి కొందరు స్వార్థ రాజకీయ కుట్ర దారులు అతన్ని పొట్టన పెట్టుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గద్దం రజిని, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి నయీం, మహిళా నాయకురాలు రాధ, స్రవంతి, కళ, నాయకులు దుర్గం ప్రభాకర్, బూడిద శంకర్, రాచర్ల రవి కుమార్, పిండి ఐలయ్య, బుర్ర ఆంజనేయులు, ఆలం శంకర్, మంకు రమేష్, ఆకుదారి శ్రీనివాస్, వడ్లూరి సునీల్ కుమార్, రేవెల్లి శ్రీకాంత్, రావుల శ్రీనివాస్, కడలి శ్రీనివాసరావు, రాచర్ల గణేష్, సునార్కర్ రాంబాబు, అంకం రాజ్ కుమార్, ఉదయ్, పారుపల్లి శివరామకృష్ణ, అవునూరి పోశం, సతీష్, వేముల శ్రీనివాస్, మెండ భాస్కర్, రంజిత్, కోర గట్టయ్య మాయ తిరుపతి, షరీఫ్, రాజేశం, లింగయ్య, మహేష్, శివ లు పాల్గొన్నారు.



### బీజేపీ ఎంఎల్ సి అభ్యర్థి ప్రేమెందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్

సంస్థాన్ నారాయణపూర్ మే 21 :(వార్తమిర్రర్) : భారతీయ జనతా పార్టీ నారయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ అధ్యక్షతన మండల పార్టీ పదాధికారుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరీ వీరారెడ్డి మాట్లాడుతూ ఈనెల 27తారీఖు నాడు జరిగే వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఏమ్మేల్సీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా మన పార్టీ అభ్యర్థి అయినా శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలోపించడం కోసం ప్రతి నాయకుడు కార్యకర్త తమ తమ గ్రామంలో ఉన్న ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించవలసిందిగా కోరారు. సమావేశం అనంతరం మండల కేంద్రంలో పట్టభద్రులను కలిసి అభ్యర్థి గెలుపు కోసం మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యాక్షులు భాస్కర్ నర్సింహ్మా వంగరీ రఘు జగత్ కుమార్ వెంకటచారీ మండల ప్రధాన కార్యదర్శి బండమీదీ కిరణ్ కోర్ర శంకర్ చౌహాన్ మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి గోల్లూరీ యాదగిరి సుర్వి వేంకటేశష్ కోడూరి బీరప్ప జంగయ్య కట్కూరీ వేంకటేష్ సిలివేరు వేంకటేష్ ఉప్మాగుల గిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకుడు రాజీవ్‌గాంధీ



మందమర్రి మే 21: వార్త మిర్రర్ ప్రతినిధి : దివంగత రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ప్రజల కొరకు ఎనలేని సేవలు చేసి, దేశం కోసం దేశ ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించిన గొప్ప నాయకుడని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలో మార్కెట్ ప్రాంతంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, దేశంలోని యువతకు 18 సంవత్సరాలకు ఓటు హక్కును కల్పించడం, పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకు రావడం తోపాటు ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, పైడిమల్ల నర్సింగ్, ఎండి పాషా, ఎండి ఇసాక్, నామిని ముత్తయ్య, ఎర్ర రాజు, బి వేణుగోపాల్, రాయబారపు కిరణ్, ముదారపు శేఖర్, ఎండి జమీల్, బత్తుల సతీష్, రాజ్ కుమార్, ఎండి జావిద్ ఖాన్, అదేపు వేణు లు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

మిర్యాలగూడ, మే 21:-( వార్త మిర్రర్) మాజి ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ తిరునగరి భార్గవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా దళిత, బిసి నాయకులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పగిడి రాంలింగయ్య యాదవ్, మాజి మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, మాజి కౌన్సిలర్ పెద్ది శ్రీనివాస్ గౌడ్, డిసీసీబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, కౌన్సిలర్ల మలగం రమేష్, ఎండీ. ఖాదర్, సైదిరెడ్డిలు పాల్గొన్నారు.



## జీవితంపై విరక్తితో వృద్ధుడి ఆత్మహత్య

మందమర్రి మే 21: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన మేకల కొమురయ్య (60) విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను పట్టుకొని, ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణ ఏఎస్ఐ భగవత్ తెలిపిన వివరాల ప్రకారం, కూలి పని చేసుకుని జీవించే కొమురయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం, అతని ఎడమ చేయి అంగవైకల్యం మూలంగా సరిగా పని చేయకపోవడంతో జీవితంపై విరక్తి చెంది, సోమవారం బహిర్భూమికి అని చెప్పి, ఇంటి నుండి బయటకు వెళ్లి వెళ్లిపోయాడని, ఎంతకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా, గ్రామ సమీపంలోని వాగు ప్రక్కన గల విద్యుత్ సరఫరా ట్రాన్స్ఫార్మర్ ని పట్టుకుని ఆత్మహత్య చేసుకొని, మృతి చెందాడని తెలిపారు. ఈ మేరకు మృతుని భార్య మేకల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సీతారాంపల్లిలో భీరయ్య కామరాతిల కల్యాణ వేడుకలకు సర్వం సిద్ధం

మందమర్రి మే 21: వార్త మిర్రర్ ప్రతినిధి : గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన అయ్యల్ల భీరయ్య కామరాతుల కళ్యాణంకు జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాం పల్లి గ్రామంలో గల బీరప్ప ఆలయం ముస్తాబయింది. ఈ కళ్యాణ వారోత్సవాలను బుధవారం పాలు, నెయ్యి దేవుళ్ళకు సమర్పించడంతో పండుగ వేడుకలు ఘనంగా మొదలు కానున్నాయి. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా కళ్యాణ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో, దాదాపు వారం రోజులపాటు వేడుకలను భీరన్న దేవుని పూజారులచే వేడుకలను నిర్వహించనున్నారు. పోచమ్మ బోనాలు, లింగాలను దాయడం, తీసుక రావడం, ఆదివారం తెల్లవారు జామున లగ్నం బోనాలను తీసుకువచ్చిన తర్వాత పట్నం వేసి, ఘనంగా కామరాతి బీరప్పల కళ్యాణం జరగనుంది. ఈ వేడుకలు జరిగినన్ని రోజులు ప్రతిరోజు బీరన్న కళాకారులు గజ్జలు కట్టి, వారి సాంప్రదాయ వేషధారణతో డోలు, తాళాలు కొడుతూ, పలు తీర్ల అసాధారణ విన్యాసాలతో కులస్తులతో పాటు ఊరి ప్రజలను అలరించనున్నారు. అంతేకాకుండా ఈ వేడుకలకు కురుమ, గొల్ల కులస్తుల ఇళ్ళు లు పలువురు బంధువుల రాకతో కళాకాలలాడనున్నాయి. ముఖ్యంగా పోచమ్మ బోనాలు, లింగాలను తేవడానికి వెళ్లడం, లగ్నం బోనాలు, నాగవెల్లి బోనాలు ఈ వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ఆదివారం



లగ్నం, బుధవారం నాగవెల్లి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయుచున్నారు. కేవలం గొల్ల కురుమ కులస్తులు, వారి బంధువులే కాకుండా అన్ని కులాల వారు సైతం ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి రానున్నారు. దీంతో సీతారాం పల్లి లో పండగ వాతావరణం నెలకొంది.



## సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ బృందం గ్రామీణాభివృద్ధిపై అధ్యయనం

మిర్యాలగూడ, మే 21:-( వార్త మిర్రర్) సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం ఫౌండేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం కోసం గ్రామ అటాచ్మెంట్ మాడ్యూల్పై అవగాహనకై మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీకి చెరుకున్నారు. ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ, ఎంఈఓ ఏం. బాలాజీనాయక్, ఎంపీఓ పద్మ, వీరారెడ్డి, ఏపీఓ కళావతిలు వారికి స్వాగతం పలికారు. గ్రామంలో వారు సుమారు మరో 3రోజులు ఉంటారని, గ్రామీణాభివృద్ధిపై అవగాహన, అధ్యయనం చేస్తారని ఎంపిడిఓ తెలిపారు వారు మంగళవారం గ్రామంలో జనాభా, గృహాల సంఖ్య, తాగునీటి సరఫరా, 24 గంటల విద్యుత్ సరఫరా, గ్రామస్తుల జీవనోపాధి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల అమలు, అంగన్ వాడి కేంద్రాల పని తీరు, అమ్మ ఆదర్శ పాఠశాల యూనిఫాం కుట్టడం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జి. అనిత



## రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం

మందమర్రి మే 21: వార్త మిర్రర్ ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు దొడ్డ రకం వడ్లకు సైతం బోనస్ ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సన్నవడ్లకు మాత్రమే బోనస్ చెల్లిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి నిరసిస్తూ మంగళవారం మండలంలోని ఆదిల్ పేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, దొడ్డ వడ్లకు సైతం సన్నబడ్లకు ఇస్తుండగా 500రూపాయల బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి వేల్పుల రవి, ఎంపీపీ గుర్రం మంగా శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ ఎల్ రాజకుమార్, కో ఆప్షన్ సభ్యుడు నసీర్, మాజీ సర్పంచ్లు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు మీసాల ఉదయ్ కుమార్‌కు ఓయూ డాక్టరేట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 21.... తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తెలుగు భాష ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మీసాల ఉదయ్ కుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ డాక్టరేట్ ను ప్రకటించింది. నల్లగొండజిల్లా, అను ముల మండలం, చిత్తగూడెం గ్రామా నికి చెందిన మీసాల రామ చంద్రయ్య కుమారుడు ఉదయ్ కుమార్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది. 2017 లో యూజీసీ నెట్ ద్వారా దేశంలోని ఉత్తమ ర్యాంక్ తో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్) కు ఎన్నికై పరిశోధనను ప్రారంభించారు.



ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆచార్య వెలుదండ నిత్యానందం రావు పర్యవేక్షణలో" పెద్దింటి అశోక్ కుమార్ నవలలు సమగ్ర పరిశీలన" అనే అంశం పై పరిశోధన చేశారు. తన పరిశోధన గ్రంధాన్ని సమర్పించి డాక్టరేట్ కు ఎంపికైనారు. డాక్టరేట్ కు ఎంపికైన ఉదయ్ కుమార్ 2018 లో తెలంగాణప్రభుత్వం నిర్వహించిన గురుకుల ఉపాధ్యాయ ఎంపిక పరీక్షల్లో ఉద్యోగం సాధించి, ప్రస్తుతం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తెలుగుభాష



ఉపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్నాడు. కాగా డాక్టరేట్ సాధించిన ఉదయ్ కుమార్ ను ఉస్మానియావిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రవీందర్ యాదవ్, శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి, ఆచార్య సంకుసాల మల్లేశం, మామా బీజేపీ సీనియర్ నాయకులు మల్లెల నర్సింగ్ రావు ఆశీర్వదించారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆచార్య ఎం.గోనానాయక్, రిటైర్డ్ ఓయూ ఓఎస్డి క్రిష్ణారావు, ఓయూ తెలుగు విభాగం ప్రొఫెసర్ ఆచార్య సూర్య ధనుంజయ్, కన్నడ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ లింగప్ప, సాంఘీక సంక్షేమ గురుకులాల సెక్రెటరీ సీత లక్ష్మీ, ఆర్ సిఓ, ప్రిన్సిపాల్ ఇతరులు అభినందనలు తెలిపారు.

# వాకర్స్ కలిసి ఓటు అభ్యర్థించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి

మిర్యాలగూడ, మే 21:-( వార్త మిర్రర్) వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డి మంగళవారం తెల్లవారుజామున మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎన్ఎస్పీ క్యాంప్ మైదానంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మేడే రాజీవ్ సాగర్, నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్ధార్థ, స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ లో పాల్గొని వాకర్స్ ను వ్యక్తిగతంగా కలిసి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం రెడ్డికాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం



నందు మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు గారితో కలిసి మీడియాతో మాట్లాడుతూ రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.





## కాసీపేట 1గని
## కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
### గనిలో త్రాగునీరు సమస్యను పరిష్కరించండి

మందమర్రి మే 21: వార్త మిర్రర్ ప్రతినిధి : సింగరేణి ఏరియాలోని కాసీపేట 1 పనిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు పలు సమస్యలపై యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం గని మేనేజర్ భూశంకరయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ, ముఖ్యంగా గనిలో త్రాగునీటికి కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా గనిపై పూర్తిస్థాయిలో గదులు నిర్మించే వరకు తాత్కాలిక బైక్ షెల్టర్ ఏర్పాటు చేయాలని, కుటీరము, రెస్ట్ హాల్ ల నిర్వహణ సరిగ్గా నిర్వహించాలని, ల్యాంప్ రూమ్ లో తగినన్ని స్పేర్ పార్ట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రిషన్, ఫిట్టర్లకు అన్ని డిస్ట్రిక్ట్ లకు హెల్పర్లను కేటాయించాలని, సర్ఫేస్ లో విధుల అనంతరం కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోవడానికి తగినన్ని పంపులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి దెబ్బటి తిరుపతి, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, ఆర్గనైజర్ బేతి భరత్, సీనియర్ నాయకులు అలవాల సంజీవ్, కందుగుల రమేష్, పిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వ్యవసాయ విస్తరణ అధికారి

మందమర్రి మే 21: వార్త మిర్రర్ ప్రతినిధి : మండలంలోని సారంగపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం నాణ్యత ప్రామాణాలపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతులకు వేసవి దుక్కులు, పచ్చిరొట్ట విత్తనాల లభ్యత, సాగు, అనధికార కలుపు సంహారకాలు, నకిలీ పత్తి విత్తనాలు వాడకంతో కలిగే దుష్ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు 6200 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కమల మనోహర్, ఫిరోజ్, మహేందర్, సతీష్, మహిపాల్ లు పాల్గొన్నారు.



## మున్సిపల్ కాంట్రాక్టర్లు
## తాము చేసే పనులు సక్రమంగా నిర్వహించాలి
### మున్సిపల్ కమిషనర్ యూసఫ్

మిర్యాలగూడ, మే 21:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో కాంట్రాక్టర్లు చేసిన పనులలో పూడ్చని గుంతలుంటే వెంటనే పూడ్చాలని మున్సిపల్ కమిషనర్ ఎండి, యూసుఫ్ కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో కాంట్రాక్టర్లు పని చేసిన మురికి కాల్వల గోతులు అలాగే ఉంటే ప్రమాదాలు జరిగితే కాంట్రాక్టర్ల బాధ్యత వహించాల్సి ఉంటుందని వారికి తెలిపారు, వారితో అండర్ టేకింగ్ తీసుకున్నారు. అదే విధంగా వేసిన బోర్ బావులకు పైపులు బిగించకుండ ఉంటే వెంటనే బిగించాలని కోరారు. కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారి పట్టణం గుండ వెళ్తున్నదని, రహదారి అధికారులు రోడ్డుకిరువైపుల మురికీ కాల్వలు నిర్మించి వాటికిరువైపుల ఉన్న గుంతలు పూడ్చలేదని ఏదైనా ప్రమాదం జరిగితే ప్రజలు మున్సిపాలిటీగా బాధ్యులుగా చేస్తారని అందుకు తాము పూడ్చే పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.



## పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలి

మందమర్రి మే 21: వార్త మిర్రర్ ప్రతినిధి : పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆద్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. మంగళవారం మండలంలోని పులిమడుగు, అందుగులపేట, సారంగపల్లి గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా పులిమడుగు, అందుగులపేట గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. అందుగుల పేట గ్రామ పంచాయతీలోని నర్సరీ ని సందర్శించి, పులిమడుగు గ్రామ పంచాయతీ లోని చెత్త నిర్వహణ షెడ్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేవ్ పార్టీ అంటే ఏంటి?
# సెలబ్రెటీలు పట్టుబడి ముఖం దాచుకునేంత తప్పు ఏం చేస్తారు?

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 21 బెంగళూరులో ఒక బర్త్ డే పార్టీ పేరుతో రేవ్ పార్టీ నిర్వహించారనే సమాచారంతో బెంగళూరు పోలీసులు కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో తెలుగు సినీ ప్రముఖులు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో.. అసలు ఈ రేవ్ పార్టీ అంటే ఏంటని చాలా తెగసెర్చ్ చేస్తున్నారు. రేవ్ పార్టీ గురించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. నగరాల్లో పార్టీ కల్చర్ విపరీతంగా పెరిగిపోతుంది. సందర్భం ఏదైనా.. విచ్చలవిడిగా ఎంజాయ్ చేసేందుకు చాలా మంది యువత ఆసక్తి చూపుతున్నారు. అందులోనూ.. కాస్త డబ్బున్న యువత అయితే.. ఈ పార్టీలకు బానిసలు అయిపోతున్నారడంలో అతిశయోక్తి లేదు. ఇప్పుడు తాజాగా రేవ్ పార్టీ అనే మాట రెండు తెలుగు రాష్ట్రాల్లో మారుమోగిపోతోంది. అందుకు కారణం.. బెంగళూరులో నిర్వహించిన ఓ రేవ్ పార్టీలో తెలుగు సినిమా ఇండస్ట్రీకి చెందిన సెలబ్రెటీలు, పలువురు రాజకీయ ప్రముఖులు పట్టుబడటమే. ఇప్పటికే తెలుగు సినిమా నటీనటులు..కొందరు ఈ ఘటనపై స్పందించారు కూడా. గతంలో చాలా మంది రేవ్ పార్టీలు నిర్వహించి పట్టుబడినా.. సెలబ్రేటీలు ఎందుకు ఈ పార్టీల్లో పాల్గొంటారు? అసలు ఈ రేవ్ పార్టీ అంటే ఏంటి? ఇందులో ఏం చేస్తారు? ఎందుకు పోలీసులు పట్టుకుంటారు? లాంటి విషయాలపై నెటిజన్లు తెగ సెర్చ్ చేస్తున్నారు. రేవ్ పార్టీ గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.. ఈ పార్టీ కల్చర్ అనేది 1950 లో ఇంగ్లండ్‌లో మొదలైంది. ఆ తర్వాత.. ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించింది. ఈ పార్టీలో తొలుత మ్యాజిక్, డ్యాన్స్‌ను ఎంజాయ్ చేసేవారు. నేరుగా సంగీత కళాకారులు ఈ పార్టీల్లో ప్రదర్శనలు ఇచ్చేవారు. ఆ తర్వాత ఈ పార్టీ కల్చర్ కొత్త రూపు సంతరించుకుని.. ఒక క్లోజుడ్ ప్రదేశంలో, పెద్ద హాల్‌లో చెవులు పగిలిపోయే మ్యాజిక్ పెట్టుకుని మంద్యం సేవిస్తూ.. పార్టీ చేసుకునే వారు. వైల్డ్ బిహేవియర్‌తో చేసుకునే పార్టీలకు 'రేవ్' అని పిలవడం మొదలుపెట్టారు. సాధారంగా మధ్య సేవిస్తూ, డ్యాన్స్‌లు వేస్తూ పార్టీలు చేసుకోవడం వేరు.. ఈ రేవ్ పార్టీలు వేరు. ఈ రేవ్ పార్టీ అని పదం మొదట లండన్‌లో పుట్టింది. రేవ్ పార్టీలో పాల్గొనే వారిని రేవర్స్ అని పిలుస్తారు. ప్రముఖ జాజ్ సంగీత



విద్వాంసుడు మిక్ ముల్లిగాన్‌ను "కింగ్ ఆఫ్ ది రేవర్స్" అని అంటారు. క్రమక్రమంగా ఈ రేవ్ పార్టీ కల్చర్.. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు వేదికైంది. మద్యంతో పాటు అమ్మాయిల డ్యాన్స్ అశ్లీల నృత్యాలు చేయించడమే కాకుండా.. యాంఫేటమిన్, ఎల్ఎస్‌డీ, కెటామైన్, మెథాంఫేటమిన్ , కొకైన్ , గంజాయి వంటి మాదకద్రవ్యాలు రహస్యంగా వినియోగించడం ప్రారంభం అయింది. ఇలాంటి చట్టవ్యతిరేక రేవ్ పార్టీలు జరుగుతున్నాయని పోలీసులకు సమాచారం అందితే.. వెంటనే దాడి చేసి.. పార్టీలో పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకుని, నిర్వహకులను అరెస్ట్ చేస్తారు. ఈ పార్టీలతో డ్రగ్స్ వాడకం విపరీతంగా పెరగడంతోనే పోలీసులు ఈ రేవ్ పార్టీలపై ఉక్కుపాదం మోపుతున్నారు. అయినా కూడా.. కొంతమంది సెలబ్రేటీలు ఈ రేవ్ పార్టీ కల్చర్ నుంచి బయటపడలేకపోతున్నారు.



## రాజీవ్ గాంధీ వర్ధంతిలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట రెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీలోని కనకదుర్గ గుడి సెంటర్లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాలవే సి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఇంద్ర కీలాద్రి కనకదుర్గ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర గౌడ సంఘం నాయకులు బద్దం ధనుంజయ్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త బద్దం నిఖిల్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : విజయవాడ ఇంద్రకీలాద్రి లో ప్రసిద్ధమైన దేవస్థానంలో కనకదుర్గ ఆలయంలో కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, వారి కుమారుడు ప్రముఖ వ్యాపారవేత్త బద్దం నిఖిల్ గౌడ్, ఈ సందర్భంగా బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో కృష్ణా నది ఒడ్డున ఇంద్రకీలాద్రి పర్వతం పైన ప్రసిద్ధమైన దేవాలయం కనకదుర్గ ఆలయంలో అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు, సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానని తెలిపారు తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడు బద్దం ధనుంజయ గౌడ్

# సిపిఎం తీన్మార్ మల్లన్నకు పూర్తి మద్దతు

## జూలకంటి రంగారెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్: నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ యం యల్ సి గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు తమపూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు జూల కంటి రంగారెడ్డి తెలిపారు.చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో సిపి ఎం బాగస్వామి గా ఉన్నందున ఇక్కడ కాంగ్రెస్ బలపరిచే తీన్మార్ మల్లన్న కు పట్టభద్రులు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.సన్న,దొడ్డు వడ్లు అనే తేడాలేకుండా అన్ని రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ,500/- లు బోనస్ ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు అండగా ఉండాలని కోరారు.ఎన్నికల హామీలను అమలు పర్చాలని, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం,కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగారెడ్డి,డి అశోక రెడ్డి, రాంరెడ్డి, ఐతరాజు నర్సింహా, సిపిఎం మండల నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.






## యాదాద్రిలో దివ్యాంగులకు, వృద్ధులకు ఇకనుంచి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉచిత దర్శనం
### ఆలయ ఈవో భాస్కరరావు ఉత్తర్వులు జారీ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణలో ప్రముఖ్య పుణ్యక్షేత్రంగా పేరుగాంచింది యాదాద్రి శ్రీలక్ష్మినరసింహాస్వామి ఆలయం. ఈ ఆలయంలో ఈ నెల 20వ తేదినుంచి స్వామివారి జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అయితే, యాదాద్రి గుట్టపైకి వెళ్లేవారికి ఆలయ అధికారులు ఓ శుభవార్తను అందించారు. ఇకనుంచి ఆలయ దర్శనానికి విచ్చేసే దివ్యాంగులు, వృద్ధులకు నేరుగా, ఉచితంగా లక్ష్మీ నరసింహ స్వామిని దర్శనం చేసుకునే అవకాశాన్ని ఆలయ అధికారులు కల్పించారు. ఈ మేరకు ఆలయ ఈవో భాస్కర్ రావు సంబంధిత విభాగానికి ఉత్తర్వులు కూడా జారీ చేశారు.యాదాద్రి ఆలయంలో ప్రతిరోజూ ఉదయం 7:30 నుంచి 8:30 గంటల వరకు, 10 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, రాత్రి 8:30 నుంచి 9 గంటల మధ్య తూర్పు గోపురం నుంచి భక్తులను నేరుగా ఆలయంలోకి అనుమతించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.



## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి రూ. 35వేల ఆర్ధికసాయం

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పానుగుల్ల వెంకటేశం గౌడ్ ఈనెల 12న అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు మృతుడి నివాసానికి వెళ్లి వెంకటేశం చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల ద్వారా సేకరించిన రూ. 35వేల నగదును మృతుడి భార్య బాలమణి, కుమారుడు శివకుమార్ లకు ఆర్థిక సాయంగా అందజేశారు. వెంకటేశం మృతి పార్టీకి తీరని లోటు అని, ఆయన గ్రామానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహా గౌడ్, మాజీ సింగిల్విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ కొయగూర నర్సింహా, మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు మహ్మద్ వాజీద్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు భీమిడి చిన్న వెంకట్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు గోపగోని నర్సింహా, మాజీ కోఆప్టెడ్ సభ్యుడు బుస్సు భిక్షపతి, నాయకులు బొడిగె రవీందర్, అంతటి సత్తయ్య, యువజన నాయకుడు నమ్ముల అనిల్ గౌడ్, పానుగుల్ల అశోక్ తదితరులు ఉన్నారు.



## అనసూయ కు నివాళులర్పించిన సిపిఎం నాయకులు చెరుపల్లి, జూలకంటి

చిట్యాల వార్తా మిర్రర్: ప్రముఖ ఈనాడు దినపత్రిక చిట్యాల విలేఖరి పాటి మోహన్ రెడ్డి తల్లి అనసూయ ( 92) అకాల మరణం పట్ల సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.చిట్యాల లో మంగళవారం నాడు వారు అనసూయ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అనసూయ కుమారులు మాధవరెడ్డి, మోహన్ రెడ్డి లతో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాటి అనసూయ, ఈశ్వరయ్య దంపతులు ఇరువురు చిట్యాల లో జరిగిన వ్యవసాయ, హమాలీ కార్మికుల పోరాటాలకు అండగా ఉన్నారని కొనియాడారు.చిన్న కుమారుడు మోహన్ రెడ్డి ఈనాడు పత్రికా విలేఖరి గా సుదీర్ఘ కాలం తమ సేవలు అందిస్తుండగా, పెద్ద కుమారుడు మాధవరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సరోజ, నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, నారబోయిన శ్రీనివాసులు, ఐతరాజు నర్సింహా, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్ ఫలితాల్లో సత్తా చాటిన తండా ప్రణీత్ గౌడ్



సంస్థాన్ నారాయణపూర్ మే 21 :( వార్త మిర్రర్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన తండా వెంకటేశం గౌడ్ కుమారుడు తండ ప్రణీత్ గౌడ్ ఎంసెట్ ఇంజనీరింగ్ భాగంలో 3289 ఉత్తమ ర్యాంకు సాధించాడు. పదవ తరగతిలో 9.7.జిపి మార్కులు , ఇంటర్ హైదరాబాద్ లోని శ్రీ గురు కళాశాలలో ఎంపీసీ విభాగంలో 946 మార్కులు సాధించాడు.. ఉత్తమ ర్యాంకు సాధించిన తండ ప్రణీత్ గౌడ్ కు కుటుంబ సభ్యులు, గ్రామస్తుల అభినందనలు తెలిపారు..

## తెలంగాణ ఉద్యమకారుడిని ఆదుకోండి
### కుడికాలు కోల్పోయి ఇబ్బంది పడుతున్న మల్లారెడ్డి
### పెన్షన్,ట్రై సైకిల్ లేక ఇబ్బంది పడుతున్నాడు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 21: తెలంగాణ ఉద్యమంలో 2001 నుండి చురుకుగా పాల్గొని,జైలు భరో,తెలంగాణ ఉద్యమ సమయంలో చాలా సార్లు అరెస్ట్ అయ్యాడు. కాగా అతనిపై ఎఫ్.ఐ ఆర్ నెంబర్ లు 130/2012,79/2013 నమోదు అయ్యాయి. అలాగే తెలంగాణ ధూమ్ ధాం,రాస్తారోకోలు, ధర్నాలు,ర్యాలీలలో వందలాది మంది యువతను వెంట బెట్టుకొని ఉద్యమాన్ని తారస్థాయికి తీసుకెళ్లిన రాయికల్ పట్టణానికి చెందిన తీగుళ్ల మల్లారెడ్డి 68 సంవత్సరాల వయసు గల అతనిది ఇటీవల ఇన్ఫెక్షన్ కారణంగా కుడికాలు తీసివేశారు. దాదాపు నాలుగు నుండి ఐదు లక్షల వరకు ఆపరేషన్కు ఖర్చు చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వపరంగా ఎలాంటి సహాయ సహకారాలు అందలేదు.68 సంవత్సరాల వయసు ఉన్నప్పటికీ పెన్షన్ కూడా రావడంలేదని, దురదృష్టవశాత్తు తన కుడికాలు పోవడం వల్ల ఇప్పుడు మంచానికే అంకితమయ్యాడని,అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎం రిలీఫ్ ఫండ్ పెట్టుకున్నాడని,ఇప్పటి వరకు రిలీఫ్ ఫండ్ రాలేదని స్థానికులు తెలిపారు. జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,కలెక్టర్ యాస్మిన్ భాషా స్పందించి, ట్రై సైకిల్ తో పాటు, సీఎం రిలీఫ్ ఫండ్,వికలాంగుల పెన్షన్ ఇప్పించాలని మల్లారెడ్డి కోరారు.



## రాకేష్ వైద్యఖర్చులకు ఆర్థిక సాయం అందజేత

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మెట్టు రాకేష్ గతకొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ ఇంటివద్దనే ఉంటున్నాడు. మంగళవారం శ్రీరామాంజనేయ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు రాకేష్ ను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం లారీ యూనియన్ అసోసియేషన్ తరుపున రూ. 10వేల నగదును బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు లోడె సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మెట్టు నరేందర్, మెట్టు అచ్చయ్య, రూపని దుర్గయ్య, వంగూరి మల్లేష్, పాకాల నాగరాజు, పొలిమేర గాలయ్య, ఈరమల్ల ముత్యాలు, మెట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



బాలనటిగా పలు మలయాళ, తమిళ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు అనిఖా సురేంద్రన్. 'బుట్ట బొమ్మ' చిత్రంతో తెలుగు ఇండస్ట్రీ కి పరిచయమైంది. సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం అంతగా ఆకట్టుకోకపోవడంతో ఈ సినిమా వల్ల హీరోయిన్ గా ఆమెకు అంతగా ఉపయోగపడలేదు. అయితే ఆమె తమిళ, మలయాళంలో మాత్రం ఎదో ఒక సినిమా చేస్తూ ఆసక్తికరంగా వార్తల్లో నిలుస్తోంది. అజిత్ నటించిన 'ఎన్నై అరిందాల్', విశ్వాసం వంటి తమిళ చిత్రాలలో బాలనటి పాత్రలో అనిఖా మంచి పేరు సంపాదించుకుంది. 'నాన్ రౌడీ థాన్', 'మృధన్' వంటి చిత్రాల్లో కూడా ఆమె నటించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సోషల్ మీడియాలో తనకు వస్తున్న బ్యాడ్ కామెంట్స్ గురించి స్పందించింది.

# నేను కూడా మనిషినే..!

"చిత్రసీమలో ఇలాంటి విమర్శలు నటీమణులు పెద్ద ఎత్తున ఎదుర్కొంటున్నారు. ఆకర్షణీయంగా దుస్తులు ధరించడం నా వ్యక్తిగత విషయం. నా స్టైలింగ్ నా ఇష్టం. విమర్శించారని... నా ఇష్టాన్ని పక్కన పెట్టలేను. ఈ విమర్శలు వస్తాయి.. పోతాయి. ఇవన్నీ జీవితంలో ఒక భాగం మాత్రమే. కామెంట్ చేయాలనే ఉద్దేశం ఉన్నవారు చీర కట్టుకున్నా కామెంట్స్ చేస్తారు. అయితే నా దుస్తుల విషయంలో కొందరు చేసే కామెంట్లు నన్ను చాలా ప్రభావితం చేస్తాయి. నేను కూడా మనిషినే. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తట్టుకోవడం కష్టంగా ఉంటుంది" అని అనిఖా ఎమోషనల్ అయింది.



## విజయ్ 'ది గోట్' నుంచి క్రేజీ అప్‌డేట్ షేర్ చేసిన దర్శకుడు

తమిళ అగ్ర కథానాయకుడు దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్'. ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రీసెంట్‌గా ఈ సినిమా తేదీని మేకర్స్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ సినిమాను సెప్టెంబర్ సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇక ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి దర్శకుడు వెంకట్ ప్రభు సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నాడు.

ఈ సినిమా విజువల్ ఎఫెక్ట్స్ పనుల కోసం హాలీవుడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి వీఎఫ్ఎక్స్ పనులు పూర్తయినట్లు దర్శకుడు వెంకట్ ప్రభు తెలిపారు. అలాగే ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికర ఫొటోను కూడా షేర్ చేశారు. ఈ ఫొటోలో విజయ్ లుక్ ఎంతో పవర్‌ఫుల్‌గా ఉంది. ఇక ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని కల్పతి ఎస్ అఘోరం నిర్మిస్తున్నాడు. మీనాక్షి చౌదరి, వైభవ్, ప్రేమి అమరెన్, యుగేంద్రన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ప్రభాస్ 'బుజ్జి' వచ్చేసింది


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గత శుక్రవారం ఇన్‌స్టా వేదికగా ఒక ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. డార్లింగ్స్ త్వరలోనే మన లైఫ్‌లోకి ఓ కొత్త పర్సన్ రాబోతోన్నారు.. గుడ్ న్యూస్ వెయిట్ చేయండి అంటూ ప్రభాస్ ఓ పోస్ట్ వేశాడు. అయితే ఈ పోస్ట్ పెట్టగానే అభిమానులు అందరూ ప్రభాస్ పెళ్లి అనౌన్స్‌మెంట్ కావోచ్చని తెగ సంబరాలు చేసుకున్నారు. మరోవైపు ఈ పోస్ట్ సినిమా అప్‌డేట్ అవ్వోచ్చని కామెంట్లు వచ్చాయి. అయితే ఈ రూమర్స్‌కు చెక్ పెడుతూ 'కల్కి 2898 ఏడీ' సినిమా నుంచి బుజ్జి అనే పాత్రను రివీల్ చేయనున్నట్లు తెలిపాడు. ఇక చెప్పినట్లుగానే తాజాగా ఈ మూవీ నుంచి బుజ్జి అనే పాత్రను రివీల్ చేశాడు ప్రభాస్.

తాజాగా బుజ్జికి సంబంధించిన గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ సినిమాలో బుజ్జి పాత్ర చిట్టి రోబో అని తెలుస్తుంది. బుజ్జి పేరుతో అందరూ దాన్ని పిలుస్తున్నారు. ఎవరా బుజ్జి అంటూ అంటూ వచ్చిన ఈ చిట్టి రోబోకు



హీరోయిన్ కీర్తి సురేశ్? వాయిస్ ఓవర్? ఇచ్చింది. బుజ్జి మాటలు, బుజ్జి చేసే అల్లరి ఎంటర్‌టైనింగ్‌గా అనిపించాయి. ఇక గ్లింప్స్ చివరిలో 'నా లైఫ్ ఎంటి? బాడీ లేకుండా బతికేయాల్సిందేనా' అంటూ చెబుతుండగా.. ప్రభాస్ వచ్చి 'నీ టైమ్ మొదలైంది బుజ్జి' అంటూ ఒక స్పెషల్ కారును రివీల్ చేయబోయాడు. అయితే ఇక్కడ ట్విస్ట్ ఇస్తూ బుజ్జి గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే మే 22 వరకు వెయిట్ చేయాల్సిందేనని చిత్రయూనిట్ తెలిపారు. మహానటి దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో దీపిక, దిశా పటానీ హీరోయిన్లు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూన్ 27న సినిమా విడుదల కానుంది.

## జూలైలో భారతీయుడు - 2



యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం ' భారతీయుడు 2'. వీరిద్దరి కాంబినేషన్‌లో 1996లో విడుదలైన బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన 'ఇండియన్' చిత్రాన్ని 'భారతీయుడు'గా విడుదల చేసింది. ఆ మూవీకి సీక్వెల్‌గా ఇప్పుడు ' భారతీయుడు 2' రూపొందుతోన్న సంగతి తెలిసిందే . భారతీయుడు సీక్వెల్ అంటే ఎలాంటి అంచనాలుంటాయో వాటిని మించేలా డైరెక్టర్ శంకర్ భారతీయుడు 2ను విజువల్ వండర్‌గా ఆవిష్కరిస్తున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతిగా కమల్ హాసన్ పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్ ఇవ్వటానికి రెడీ అయ్యారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. జూలైలో సినిమాను తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్.



## దేవర నుంచి ఫస్ట్ సాంగ్ వచ్చేసింది..!

యంగ్ టైగర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ దేవర. పాన్ ఇండియా స్థాయిలో మూవీ తెరకెక్కుతున్నది. ఈ మూవీపై అభిమానుల్లో భారీగా అంచనాలున్నాయి. దాదాపు రూ.300 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిస్తుండగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ నటిస్తున్నది. ఇక సీనియర్ బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నారు.

ఈ నెల 20న ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా అభిమానులకు కానుకగా దేవర మూవీ నుంచి ఫస్ట్ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'ఫియర్' సాంగ్ అభిమానులను ఆకట్టుకుంటున్నది. ఇందులో ప్రతి పదం గూస్ బంప్స్ తెప్పించేలా ఉన్నది. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్‌ను ఇరగదీశారు. ఇదిలా ఉండగా.. దేవర మూవీ రెండు భాగాలుగా తెరకెక్కుతున్నది. దేవర తొలి భాగంగా ఈ ఏడాది అక్టోబర్ 10న దసరా కానుకగా విడుదల కానున్నది.



## 2025 సంక్రాంతికి 'గుడ్ బ్యాడ్ అగ్లీ' విడుదల

తమిళ స్టార్ అజిత్ కుమార్‌తో మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్‌లో మొదలైన ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఫ్యాన్స్‌కి బిగ్ సర్ ప్రైజ్ ఇచ్చారు. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. టైటిల్ కి తగ్గట్టు అజిత్ ని మూడు డిఫరెంట్ వేరియేషన్స్ లో పవర్ ఫుల్ గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఫస్ట్ లుక్ లో వైబ్రెంట్ అవుట్ ఫిట్స్, చేతినిండా టాటూస్, షేడ్స్ ధరించి ఎదురుగా వున్న వెపన్స్ తో అమేజింగ్ గా కనిపించారు అజిత్.

మూడు లుక్స్‌లో మూడు డిఫరెంట్ వేరియేషన్స్‌తో మెస్మరైజ్ చేశారు. సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచిన ఈ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌లలో ఒకటిగా రూపొందనున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు. అభినందన్ రామానుజం డీవోపీగా పని చేస్తుండడగా, విజయ్ వేలుకుట్టి ఎడిటర్ గా పని చేస్తున్నారు. 2025 సంక్రాంతికి ఈ చిత్రం విడుదల కానుంది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038